కొమ్ము శ్రీనివాస్ 9666 023180, 8096 660656

తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!

తెలుగు-వెలుగు

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి :03, సంచిక :23 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం మే 06, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

# తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటికీ పరిచయం చేయాలి



- మిస్ వరల్డ్ పోటీలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ఈ ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణ
- కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశం
- ప్రపంచ వ్యాప్తంగా పాల్గొననున్న 116 దేశాలకు చెందిన యువతులు
- దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3 వేల మంది మీడియా ప్రతినిధులు
- అతిథులను తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలన్న సీఎం

**హైదరాబాద్,5(తెలుగు వెలుగు):** తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటికీ పరిచయం చేయాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ఈ ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి తెలంగాణ ఆతిథ్యం ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ నెల 10 వ తేదీ నుంచి తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కాబోతున్న మిస్ వరల్డ్ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3 వేల మంది మీడియా ప్రతినిధులు, అతిథులకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలన్నారు. పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. అధికారులందరూ వివరాలు 2లో



# తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా...

- రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం
- నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
- ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- కాగజ్‌నరగ్ వేదికగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**ఆసిఫాబాద్,మే5(తెలుగు వెలుగు):** తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని.. అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ వివరాలు 2లో

## తెలంగాణలో పలుచోట్ల భూకంప్రనలు



**హైదరాబాద్,మే5(తెలుగు వెలుగు):** తెలంగాణలో పలుచోట్ల భూకంప్రనలు చోటు-చేసుకున్నాయి. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 3.2 నమోదు అయినట్లు-అధికారులు తెలిపారు. వివరాలు 2లో

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

- ఇవన్నీ ప్రభుత్వ హత్యగానే గుర్తించాలి
- ఎక్కడా ముందుకు సాగని ధాన్యం కొనుగోళ్లు
- అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి
- అందాలపోటీపై ఉన్న శ్రద్ధ రైతులపైనా పెట్టండి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**సిద్దిపేట,5(తెలుగు వెలుగు):**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మరణాలకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యులని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గు చేటుని వివరాలు 2లో



# ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

- ఉగ్రవాదంపై పోరులో అండగా ఉంటామని హామీ
- మోడీతో రక్షణశాఖ కార్యదర్శి అత్యవసర భేటీ

**న్యూఢిల్లీ,మే5(తెలుగు వెలుగు):** భారత్-పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్ ద్వారా సంభాషించారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన పుతిన్, ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తిమద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇరుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపేతం చేసేందుకు కట్టు-బడి ఉన్నామని మోదీ, పుతిన్ పునరుద్ఘాటించారు. మే 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై అధ్యక్షుడికి మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఏడాది వివరాలు 2లో

# ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

- ఉద్యోగాల నియమకాలు..కొత్త బస్సుల కొనుగోళ్ల చేశాం
- అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం
- ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనకపడేయవద్దు
- ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన



**హైదరాబాద్,మే5(తెలుగు వెలుగు):** కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన సరికాదని అన్నారు. సోమవారం వివరాలు 2లో

# గవర్నర్‌తో బిసి సంఘాల భేటీ

- బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదించినందుకు గవర్నర్‌కు ధన్యవాదాలు



**హైదరాబాద్,మే5(తెలుగు వెలుగు):**బిసి సంఘాల నేతలు సోమవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రాజ్‌భవన్‌లో కలిశారు. అసెంబ్లీ ఆమోదించిన బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని బిసి సంఘాల ప్రతినిధుల బృందం గవర్నర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో జరిగిన కులగనణ, అసెంబ్లీలో బిసి రిజర్వేషన్లపై వివరాలు 2లో

# మాక్ డ్రిల్స్ నిర్వహించండి..

- రాష్ట్రాలకు కేంద్రం సూచన

**న్యూఢిల్లీ,మే5(తెలుగు వెలుగు):** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్థాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్ని రాష్ట్రాల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని కేంద్రం సూచించింది.బుధవారం అన్ని రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించింది. భద్రతా సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో తెలపాలని సూచన చేసింది. స్వీయ రక్షణపై విద్యార్థులు, పౌరులకు అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. వైమానిక దాడులపై అవగాహన కల్పించాలని తెలిపింది.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## తెలంగాణలో పలుచోట్ల భూకంప్రనలు

(మొదటి పేజీ తరువాయి)

కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో భూమి కంపించినట్లు– సమాచారం అందుతోంది. ఈ భూకంప్రనలు కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల సుల్తానాబాద్ లో వచ్చినట్లు– తెలుస్తోంది. అలాగే నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం, జన్నారంలో కూడా భూమి కనిపించినట్లు– తెలుస్తోంది. భూమి ఒక్కసారిగా ప్రకంపించడంతో ఇళ్లలో నుంచి ప్రజలు బయటికి పరుగులు తీశారు. అయితే ఆస్థి, ప్రాణ నష్టం లాంటి సంఘటనలు జరగలేదు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

(మొదటి పేజీ తరువాయి)

రెండుదేశాల మధ్య వార్షిక సదస్సు భారత్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం మన ప్రధాని ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు. ఈ విషయాలను మన విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడితో భారత్–పాక్ సంబంధాలు భగ్గుమన్నాయి. అలాగే తదుపరి చర్యలపై కేంద్ర ప్రభుత్వం పలు కీలక భేటీలు నిర్వహిస్తోంది. ఈ సమయంలో ప్రధాని నరేంద్రమోదీతో రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ భేటీ– అయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీ– జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. లక్ష్యాలు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయని అప్పుడు సీసీఎస్ వెల్లడించింది. ఇటీవల సన్నద్ధతలో భాగంగా యూపీలోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. ఇక వరుసగా నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి, తర్వాత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్.. మోదీతో భేటీ– అయ్యారు. ఈ క్రమంలో రక్షణశాఖ కార్యదర్శి సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉగ్రదాడి తర్వాత భారత్ ఇప్పటివరకు సైనికంగా బదులివ్వకపోయినా.. పాకిస్థాన్‌ను అన్నివైపుల నుంచి దిగ్బంధిస్తోంది. సింధునది జలాలను అడ్డుకోవడం ద్వారా ఇప్పటికే పొరుగుదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయగా తాజాగా.. బగలిహార్ జలాశయం నుంచి నీటి సరఫరాను భారత్ నిలిపివేసింది. విద్యుదుత్పత్తికి ఉద్దేశించిన ప్రాజెక్టు నుంచి నీరు వదలకపోవడం వల్ల పాక్‌లోని పంజాబ్ ప్రావిన్సుకు సాగునీరు నీరందడం లేదు.

## రసాయన ఎరువుల వాడకం తగ్గాలి

- భూసారాన్ని పెంచితేనే మనుగడ
- ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి
- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో తుమ్మల

**వికారాబాద్,మే5(తెలుగు వెలుగు):** వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని,రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అధికా ఉత్పత్తి పేరుతో భూసారం దెబ్బతీస్తున్నారని అన్నారు. దీనిపై రైతులు ఆలోచన చేయాలని అన్నారు. భూసారం దెబ్బతింటే ఏ మందూ పనిచేయదని అన్నారు. రైతు వేదికలో..'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమాన్ని మంత్రితుమ్మల సోమవారం తుమ్మల ప్రారంభించారు. సభాపతి ప్రసాద్ కుమార్, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండ రెడ్డిలతో పాటు– ధరూర్ క్లస్టర్ పరిధిలోని రైతులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ సన్నద్దంలో భాగంగా శాస్త్రవేత్తలు రైతులను సమాయత్తం చేశారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలని తుమ్మల అన్నారు. యూరియా అధికంగా వాడి, మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని సూచించారు. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్ళీ పునరుద్దరించనుందని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు– అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆరేళ్లకు వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు– రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ పునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.



## తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటికీ పరిచయం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలన్నారు. ప్రతి కార్యక్రమానికి ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్‌వరల్డ్ ప్రారంభోత్సవం నుంచీ 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమం విజయవంతంగా సాగాలన్నారు. మిస్ వరల్డ్ కార్యక్రమానికి వచ్చే విదేశీ అతిథులు బస చేసే హెూటళ్లతో పాటు హైదరాబాద్‌లో వారు పర్యటించనున్న చార్మినార్, లాడ్‌బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రటేరియట్ తెలంగాణ తల్లి వంటి ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. వారికి అవసరమైన రవాణా, వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉండాలన్నారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హైదరాబాద్లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం రాకూడదన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా గ్రేటర్ సిటీ పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసీతో పాటు హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరపున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలన్నారు. వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హెూర్డింగ్‌లతో పాటు సిటీలోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలన్నారు. ఈ సమీక్షలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, రాష్ట్ర డీజీపీ జితేందర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా...

(మొదటి పేజీ తరువాయి)

రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు– చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపూర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు– తెలిపారు. జగిత్యాల– కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భంగా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ–మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల–కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించు కోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. స్మార్ట్ సిటీలు కాదు...స్మార్ట్ విలేజ్‌లను తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో రెండులక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం రాబోయే రోజుల్లో లక్ష కోట్లు– ఖర్చు చేస్తామని చెప్పారు. గడ్చిరోలీ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు ఆత్మహత్యచేసుకున్న విదర్భలో తాము పనిచేశామని చెప్పారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలన్నారు. వెనుకబడిన జిల్లాలో అభివృద్ధి కోసం మేం పనిచేస్తున్నాం. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలు పెంచుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే మేం నీటి నిల్వలు పెంచేందుకు సిద్ధం. తెలంగాణలో కూడా అలా నీటి సరస్సులను గుర్తిస్తే మేం అభివృద్ధి చేస్తాం అని గడ్కరీ హామీ ఇచ్చారు. మీ సమస్యలను అర్థం చేసుకునే అవకాశం వచ్చింది. రోడ్డు బాగుంటేనే అమెరికా ధనిక దేశం అయింది. తెలంగాణలో కూడా రోడ్లు బాగుంటేనే ధనిక రాష్ట్రం అవుతుందన్నారు. నీరు, ఇంధనం, రవాణా, కమ్యూనికేషన్, ఏఐతో ఏ ప్రదేశమైనా అభివృద్ధి జరుగుతోంది. .శ్రీనగర్, జమ్మూలో36 టన్నెల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆర్ఎస్ఎస్ లో ఉన్నప్పుడు ఆదివాసీలతో కలిసి పనిచేశాం. యువకులకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర దక్కాలి. జగిత్యాల వరంగల్ హైవేకు రూ.1000 కోట్లు– కేటాయించాం అని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీ గోడం నగేశ్, వంశీ, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పాల్వాయి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శిం చారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతన్నల గుండె కోత వినిపించడం లేదా? అని ప్రశ్నించారు.సాగునీళ్లు అందించడంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో, కొనుగోలుచేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదని.. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 15న జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దూలూరు వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో జలపతిరెడ్డి అనే రైతు మృతి చెందాడని, ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో హనుమండ్ల ప్రేమలత అనే మహిళా రైతు హఠాన్మరణం చెందిందని, ఏప్రిల్ 22న మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మదనతుర్తి కొనుగోలు కేంద్రంలో బిర్రు వెంకన్న ప్రాణాలు కోల్పోయాడని, ఏప్రిల్ 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం నేర్పుతూ చింతకింది హనుమయ్య కుప్పకూలాడని తెలిపారు. ధాన్యపు రాశులే సాక్ష్యంగా, కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మరణాలకు బాధ్యులు అని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల మీదకు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీళ్లు అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు– చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమని హరీశ్‌రావు అన్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. రైతులు ప్రాణులు కోల్పోతుంటే ఏం ముఖం పెట్టుకొని వేడుకలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని హరీశ్‌రావు అన్నారు. ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పినందుకు, ఇంకెందుకో తెలియదు గానీ ప్రకృతి పగ పట్టినట్టుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని.. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రహసనంగా మారిందని అన్నారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వలేదు.. నాణ్యమైన కరెంటు ఇవ్వలేదు.. నీళ్లు ఇవ్వలేదు.. పండిన పంటను కూడా కొనడం లేదు అని విమర్శించారు. రుణమాఫీ జరిగిన రైతులు వివరాలతో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు– చేయాలని సూచించారు. 25 శాతం మందికి రుణమాఫీ చేసి పూర్తి రుణమాఫీ జరిగిందని ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. మరికొన్ని చోట్ల దొంగల బెడద కూడా రైతన్నకు నిద్ర లేకుండా చేస్తున్నదని హరీశ్‌రావు అన్నారు. ఇంటిని వదిలి, రోజుల తరబడి రైతులు వరి కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పి అక్కడే కాపలా కాస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు పెట్టిస్తున్నదని అన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం నిరాశలోకి నెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పత్తి రైతులకు ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఈఈఒ అధికారులతో కలిసి పత్తి రైతులను ముంచి 3500 కోట్ల కుంభకోణం చేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నించిన తర్వాత విజిలెన్స్ ఎంక్వయిరీ వేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం సహా, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నా పాలకుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదని మండిపడ్డారు.

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

(మొదటి పేజీ తరువాయి)

మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామరెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్ , ఎస్టీఎంయూ జనరల్ సెక్రెటరీ పున్న హరికృష్ణ, తదితరులు ఉన్నారు. ఆర్టీసీ సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ సంఘాల నేతలు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డారు. ఆర్టీసీ సమస్యలపై ఉద్యోగులు ఎప్పుడైనా తనను కలవవచ్చని.. వారికి తానెప్పుడు అందుబాటులోనే ఉంటానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కరించడానికి తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కోసం తమ కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం , ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని..సమస్యలు పరిష్కారమవుతున్నాయని చెప్పారు. సమ్మె చేయొద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి కోసం 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని.. ఒక్కరినైనా ఇబ్బంది పెట్టలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ రూ.400 కోట్లు చెల్లించామని తెలిపారు. 2017 ప్రకారం పే స్కేల్ 21 శాతం ఇచ్చామని..సంవత్సరానికి రూ.412 కోట్ల భారం తమ ప్రభుత్వంపై పడుతోందని చెప్పారు. పీఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.1039 కోట్లు చెల్లించామని వెల్లడించారు. నెలవారీ పీఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి–2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీఎస్ బకాయిలు ఉద్యోగులకు రూ. 345 కోట్లు– చెల్లించామని అన్నారు. ఆర్టీసి పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు.కాగా, తెలంగాణ వ్యాప్తంగా మే 7 నుండి ఆర్టీసి కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలసిందే. ఆర్టీసి పరిరక్షణ, విలీన ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు కార్మికులు ప్రకటించారు. కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తోంది.

## గవర్నర్‌తో బిసి సంఘాల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఏకగ్రీవంగా చేసిన బిసి బిల్లు, ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా జనాభా లెక్కలలో సమగ్ర కులగణను చేపట్టాలని నిర్ణయించడం తదితర అంశాలపై గవర్నర్‌తో జరిగిన భేటీలో ప్రధానంగా చర్చకు వచ్చినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా వెల్లడించారు. జాతీయ స్థాయిలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాడాన్ని అభినందిస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర క్యాబినెట్ గవర్నర్ ద్వారా బిసి ప్రతినిధుల బృందం ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో బిసి ఉద్యమం రోజురోజుకు బలపడుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వంతో గవర్నర్ తమ విశిష్ట అధికారాలను ఉపయోగించి 42 బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందేలా, దేశంలోని సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేసేలా, కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేసినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. గవర్నర్‌ని కలిసిన ప్రతినిది బృందంలో బిసి కుల సంఘాల జెఎసి ఛైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బిసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్ తదితరులు ఉన్నారు. ఇబిసి సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం గవర్నర్‌ను కలిసి అగ్రవర్ణ పేదల అభ్యున్నతికి ఇబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరింది. రాష్ట్రంలో అగ్రకులాల్లో 90 శాతం కుటుంబాలు పేదరికంలో మగ్గుతూ దారిద్రంలో జీవిస్తున్నారని ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి తెలిపారు. రెడ్లు, ఆర్యవైశ్యులు, బ్రహ్మణులు, క్షత్రీయులు, కమ్మ, వెలమ, ముస్లిం, బలిజ, ఒంటరి, తెలగ తదితర కులాలకు చెందిన వారు కూడు, గుడ్డ, గూడు లేకుండా ఎంతో మంది జీవిస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమం కోసం రూ.10 వేల కోట్లు కేటాయించాలన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

మంగళవారం,
06 మే 2025



## ఈ నెల 16న అమెరికాకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



తమ కుమారుని గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి హాజరుకానున్న కవిత దంపతులువిదేశీ పర్యటనకు అనుమతి ఇచ్చిన సిబిఐ కోర్టుహైదరాబాద్: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ నెల 16 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. తమ కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనడానికి ఎమ్మెల్సీ కవిత – అనిల్ దంపతులు ఈ నెల 16వ తేదీన అమెరికాకు బయలుదేరనున్నారు. ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. అయితే, ఈ విదేశీ పర్యటనకు ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టు అనుమతిస్తూ శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది.

## కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ మంజూరైన చెక్కులను అందజేసిన మాజీ మంత్రి





**సనత్ నగర్ ( తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) మే 5:** ఆడబిడ్డ పెండ్లి కి ఆర్థిక సహాయం అందించిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి 13, షాదీముబారక్ 25 ల క్రింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డ పెండ్లి చేయడం కోసం పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక లక్ష 116 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించే ఈ కార్యక్రమంకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అర్హులైన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మి, టి.మహేశ్వరి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ లు నామన శేషుకుమారి, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, బాల నగర్, సికింద్రాబాద్ తహసీల్దార్ కార్యాలయాల సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బంట్వారం మోడల్ స్కూల్, కాలేజ్ అడ్మిషన్లు ప్రారంభం, అయ్యాయని ప్రిన్సిపల్ బ్యూలా తెలిపారు




**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మే :05 బంట్వారం:**బంట్వారం మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో లో ఇంటర్ మొదటి సంవత్సర ప్రవేశాల కోసం ఈ నెల మే 5 నుండి 20 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ బ్యూలా సోమవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ కాలేజ్ విద్యార్థులకు సాధారణ ఇంటర్ కోర్సులతో పాటు వృత్తి నైపుణ్యం కోర్సులు,ఒకేషనల్ ట్రైనింగ్.అపారల్,కంప్యూటర్ విద్య, ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సులు అందించనున్నట్లు తెలిపారు.పదో తరగతి పాసైన విద్యార్థి, విద్యార్థినిలు ఆన్లైన్ లో ఉచితంగా అప్లై చేసుకోవచ్చునీ సూచించారు. MPC,BIPC,CEC,MEC, గ్రూపులో అప్లికేషన్ చేసుకోవచ్చుని, మిగతా వివరాల కోసం,84659 81495 తెలుసుకోవచ్చని ఆమె సూచించాలి

## భారతీయ సినిమాలపై ట్రంప్ బండ !



భారతీయ సినిమాలకు అమెరికా మార్కెట్ దూరం కాబోతోంది. ఇప్పటి వరకూ అక్కడ వచ్చిన షేర్‌లో కనీసం సగం నిర్మాత అకౌంట్లో పడేది. ఇక ముందు అందులో కూడా అత్యధిక మొత్తం అమెరికా ప్రభుత్వ అకౌంట్లో టాక్స్ రూపంలో పడబోతోంది. నిర్మాతకు అతి చిన్నమొత్తమే మిగలనుంది. విదేశాల్లో చిత్రీకరించి అమెరికాలో విడుదల చేసే సినిమాలపై 100 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. కొందరు నిర్మాతలు హాలీవుడ్‌ని నాశనం చేస్తున్నారని, అందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నానని ట్రంప్ చెప్పారు.**ఇప్పటి వరకూ సినిమాలపై సుంకం స్వల్పం !...** భారత సినిమాలపై అమెరికాలో ఇప్పటి వరకూ పెద్దగా పన్నులు లేవు. సాధారణంగా దిగుమతి సుంకాలు మాత్రమే వర్తిస్తాయి. కొన్ని రాష్ట్రాల్లో మాత్రం ఏడు శాతం వరకూ ఉండేది. అయితే ఇది సినిమాను ఎక్కడ నిర్మించారన్న దానితో సంబంధం లేని పన్ను. ఇప్పుడు ట్రంప్ ఇతర దేశాల సినిమాలకే కాదు.. అమెరికాలో చిత్రీకరించని హాలీవుడ్ సినిమాలపైనా ఈ పన్ను వేశారు. అంటే హాలీవుడ్ లో నిర్మాణం కాని సినిమాలకు పన్ను విధింపు ఉంటుంది. సాధారణగా ఇండియన్ సినిమాలు అమెరికాలో షూటింగ్ జరుపుకునేది చాలా తక్కువ.**భారత నిర్మాతలకు భారీ నష్టం..** భారత్ నుంచి తెలుగు, హిందీ, తమిళ, మలయాళ సినిమాలకు అమెరికాలో మంచి మార్కెట్ ఉంది. స్టార్ హీరోల సినిమాలకు అక్కడ మంచి ఓపెనింగ్స్ వస్తాయి. సినిమా బాగుంటే.. కలెక్షన్లు ఇండియాలో కంటే ఎక్కువగా వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పటి వరకూ ఉన్న టాక్స్ స్ట్రక్చర్ ప్రకారం.. నిర్మాతలకు ప్రాఫిట్ ఉండేది. కానీ ఇప్పుడు వంద శాతం పన్ను అంటే.. అక్కడ రిలీజ్ ఖర్చులు కూడా రావేమోనన్న ఆందోళన ఉంటుంది. ఇది భారతీయ సినిమాకు గట్టి దెబ్బే అవుతుంది. ఇప్పటికే సమస్యల్లో ఉన్న సినిమాలు మరింతగా ఇబ్బందుల్లో పడతాయి.**హాలీవుడ్‌లో తగ్గిపోయిన సినిమాల నిర్మాణం...** గత ఐదు సంవత్సరాల్లో అమెరికాలో సినిమాల నిర్మాణానికి కేంద్రం అయిన లాస్ ఎంజిల్స్ లోని హాలీవుడ్ లో కార్యకలాపాలు తగ్గిపోయాయి. సినీ నిర్మాణాలు దాదాపుగా నలభై శాతం వరకూ తగ్గిపోయాయని రికార్డులు చెబుతున్నాయి. ఇటీవల కార్చిచ్చు కారణంగా చాలా వరకూ మౌలిక సదుపాయాలు కూడా కాలిపోయాయి. దీంతో పరిస్థితి మరింతగా దిగజారింది. చాలా మంది హాలీవుడ్ నిర్మాతలు అమెరికా బయట షూటింగ్ కు ప్రాధాన్యం ఇస్తున్నారు. హాలీవుడ్ సినిమాలకు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ ఉంటుంది కాబట్టి వారి సినిమా కథలకు తగ్గట్లుగా ఆయా దేశాల్లో చిత్రీకరించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కానీ ఇది ట్రంప్‌కు నచ్చడం లేదు.

## ఎల్ఆర్ఎస్‌ను వినియోగించుకోని 19 లక్షల మంది దరఖాస్తుదారులు !



లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఎన్ని సార్లు గడువు పొడిగించినా అనుకున్న లక్ష్యాన్ని సాధించలేకపోయింది. కనీసం పది వేల కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తే.. ఇప్పటి వరకూ 1900 కోట్లు మాత్రమే ఆదాయం సమకూరింది. 6.87 లక్షల అప్లికేషన్లను ప్రాసెస్ట్ చశారు. మొత్తంగా ఎల్ఆర్ఎస్ కోసం పాతిక లక్షల దరఖాస్తులు ఉన్నాయి. అంటే ఇంకా 19 లక్షల దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయి.ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులు ఎప్పటికైనా తమ సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలనే కోరుకుంటారు. అయితే ఇప్పుడు మాత్రం వారు ముందుకు రాలేదు. చాలా మందికి డబ్బులు సమస్య కాదు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కడతారు. కానీ సాంకేతిక సమస్యలు, లంచాలు, అధికారుల వేధింపుల వల్లనే ముందడుగు వేయలేకపోతున్నారు. అదే సమయంలో సాంకేతిక సమస్యలు ,OTP వెరిఫికేషన్, పేమెంట్ ఎర్రర్స్, ఆన్‌లైన్ పోర్టల్‌లో లోపాలు ఉన్నాయని ప్రజలు ఫిర్యాదు చేశారు. వాటిని పరిష్కరించలేకపోయారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల సైట్ ఇన్‌స్పెక్షన్‌లు ,ఫైనల్ అప్రూవల్స్ ఆలస్యం అవుతున్నాయి.గతంలో కాంగ్రెస్ పార్టీ ఎల్ఆర్ఎస్‌ని ఉచితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఫీజులు విధించడం వల్ల ప్రజల్లో ఆసక్తి తగ్గిపోయింది. ప్లాట్ యజమానులు, రెగ్యులరైజేషన్ చేయకపోయినా తమ ఆస్తులను విక్రయించవచ్చని లేదా వాడుకోవచ్చని భావిస్తున్నారు. ప్రభుత్వం ఫీజులను తగ్గించడం, ప్రక్రియను సరళీకృతం చేయడం,, అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం వంటి చర్యలు తీసుకుంటే ప్రయోజనం ఉంటుంది. లేకపోతే ఈ సమస్య ఇలాగే ఉంటుంది.

## క్రీడాకారులు తమ ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి




క్రీడాకారులు తమ ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు అన్నారు. తెల్లాపూర్ విలేజ్ గద్దర్ సర్కిల్ ప్రాంగణంలో అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషనల్ సొసైటీ, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ కబడ్డీ వాలీబాల్ టోర్నమెంట్ ను ఆర్.సీ పురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, ఏసీపి గంగాధర్, సీనియర్ నాయకులు బద్దం కొండల్ రెడ్డి, పద్మారావు, ఐలేష్ యాదవ్, రమేష్ యాదవ్ గార్లు మరియు పలువురు నాయకులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. ఇలాంటి పోటీలను క్రీడాకారులు వేదికగా చేసుకుని అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి పేరు తీసుకురావాలన్నారు. క్రీడకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి కబ్బడి %ఽ% వాలీబాల్ ప్లేయర్స్ స్థానికప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అడ్డదారుల్లో మన దేశంలోకి తన ఉత్పత్తులను పంపించేందుకు యత్నిస్తున్న పాకిస్థాన్

- పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాక్ ఉత్పత్తులపై భారత్ కఠిన వైఖరి
- పాకిస్థాన్ నుంచి దిగుమతులపై నిషేధం
- యూఏఈ, సింగపూర్, శ్రీలంక మీదుగా భారత్ లోకి పంపేందుకు యత్నాలు




ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ నుంచి దిగుమతులపై భారత్ పూర్తిస్థాయిలో నిషేధం విధించిన విషయం తెలిసిందే. అయితే, ఈ నిషేధాన్ని తప్పించుకుని, తమ ఉత్పత్తులను ఎలాగైనా భారత మార్కెట్లోకి చేర్చేందుకు పాకిస్థాన్ ఇతర మార్గాలను అన్వేషిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా సంస్థలు కథనాలను ప్రచురించాయి.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, సుమారు 500 మిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను ముఖ్యంగా పండ్లు, ఎండు ఖర్జూరాలు, వస్త్రాలు, సైంధవ లవణం (రాక్ సాల్ట్), తోలు వంటి వస్తువులను... ఇతర దేశాల గుండా భారత్‌కు పంపేందుకు పాక్ ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), సింగపూర్, ఇండోనేషియా, శ్రీలంక వంటి దేశాలలో ఈ వస్తువుల లేబుళ్లను మార్చి, రీప్యాకేజింగ్ చేసి, అక్కడి నుంచి భారత మార్కెట్లోకి ఎగుమతి చేసేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం.ఈ పరిణామాల నేపథ్యంలో భారత కస్టమ్స్ అధికారులు అప్రమత్తమయ్యారు. పాకిస్థాన్‌లో తయారైన ఏ వస్తువూ, ఏ మార్గంలోనూ (ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా) భారత్‌లోకి ప్రవేశించకుండా నిరోధించేందుకు కఠిన చర్యలు చేపడుతున్నారు. మే 2న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు, పాకిస్థాన్ నుంచి ప్రత్యక్షంగా గానీ, మూడో దేశం మీదుగా పరోక్షంగా గానీ వచ్చే అన్ని రకాల దిగుమతులపై నిషేధం కఠినంగా అమలవుతోంది. ఈ క్రమంలోనే అనుమానిత దిగుమతులపై కస్టమ్స్ అధికారులు ప్రత్యేక నిఘా సారించారు.

## జమ్మూకశ్మీర్ జైళ్లపై దాడికి ఉగ్రవాదుల స్కెచ్!

- ఉగ్రవాదులను విడిపించుకోవడానికి ప్లాన్
- అధికారులను అప్రమత్తం చేసిన ఇంటెలిజెన్స్ వర్గాలు
- జైళ్ల వద్ద భద్రతను భారీగా పెంచిన ప్రభుత్వం




పహల్గామ్ ఉగ్రదాడి ఘటన తర్వాత జమ్మూకశ్మీర్ లోని జైళ్లపై దాడి చేసేందుకు ఉగ్రవాదులు కుట్ర పన్నారని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. జైళ్లలో ఉన్న తమ లీడర్లను విడిపించేందుకు ప్లాన్ చేసినట్లు సమాచారం ఉందని తెలిపాయి. దీంతో జమ్మూలోని జైళ్లకు ఉన్నతాధికారులు భద్రతను పెంచారు. పహల్గామ్ ఉగ్రదాడికి సహకరించారనే అనుమానంతో అదుపులోకి తీసుకున్న వారిని అధికారులు ఈ జైళ్లలోనే ఉంచారు. ఆర్మీ వెహికిల్ పై దాడి కేసు నిందితులు నిస్సార్, ముష్తాక్ సహచరులు కూడా ఇదే జైళ్లలో ఉన్నారు.ఈ క్రమంలోనే జైళ్లపై ఉగ్రవాదులు దాడి చేసే అవకాశం ఉందని నిఘా వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో జమ్మూకశ్మీర్ జైళ్ల భద్రతను పర్యవేక్షిస్తున్న సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) అప్రమత్తమైంది. జైళ్ల భద్రతపై సీఐఎస్ఎఫ్ డీజీ ఇటీవల శ్రీనగర్ లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. జైళ్ల వద్ద భద్రతను భారీగా పెంచాలని నిర్ణయించి ఆ మేరకు చర్యలు తీసుకున్నారు.

## ఊహా లోకంలోనే తెలుగు రాష్ట్రాల విపక్షాలు!




రాజకీయాల్లో రియాలిటీని ఎంతగా గుర్తిస్తే దానికి తగ్గట్లుగా పనితీరు మార్చుకుని అంతగా మంచి ఫలితాలు సాధించడానికి అవకాశం ఉంటుంది. కానీ ఊహాలోకంలో బతికేసి.. తమ పత్రికలు..తమ మీడియా..తమ సోషల్ మీడియాలో వచ్చేదే నిజమని నమ్మేసిఅదే చెప్పుకుంటూ తిరిగితే ప్రజలు కూడా వీళ్లకి రియాలిటీ అర్థం కాదని సైటైర్లు వేసుకుంటారు. లైట్ తీసుకుంటారు. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల విపక్ష పార్టీలు అదే స్థితిలో ఉన్నాయి.**ప్రజల్లోకే వెళ్లలేకపోతున్న వైసీపీ – అధికారపక్షం వెళ్లట్లేదని ఊహా...** ఏపీలో ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా ఏడాది అవుతోంది. జగన్ రెడ్డి పార్ట్ టైమ్ లీడర్ గా పని చేస్తున్నారు. రెండు, మూడు రోజులు తాడేపల్లికి వచ్చి పథకాలు, కష్టాలు, బిర్యానీ అని ఎవరో కొంత మందిని పిలిపించుకుని పులిహోర కబుర్లు చెప్పి పోతున్నారు. ఎప్పుడైనా శవం లేస్తే అక్కడకు ఓ టూర్ పెట్టుకుంటున్నారు. టీడీపీ జనాల్లోకి వెళ్లలేకపోతోందని చెప్పుకుని స్వయంతృప్తి పొందుతున్నారు. ఆయన పూర్తిగా ఓ ఊహాలోకంలో ఉన్నారు. ఆయనను ఆ లోకంలో ఉంచి.. ఇతరులు తమ పని చేసుకుంటున్నారేమో తెలియదు కానీ.. అసలు నిజం మాత్రం జగన్ రెడ్డి ఇప్పటికీ రోడ్డెక్కలేకపోతున్నారు. బెట్టింగుల్లో నష్టపోయిన సొంత కార్యకర్తలు ఆయనను భయపెడుతున్నారన్నది అసలు నిజం. అసలు ప్రతిపక్ష హోదా లేదు కాబట్టి.. పని చేయాల్సిన అవసరం లేదని అనుకుంటున్నారు.**రేపోమాపో ప్రమాణస్వీకారం చేస్తామని బీఆర్ఎస్ డ్రీమ్స్...** భారత రాష్ట్ర సమితి ప్రతిపక్షంగా ఎంత సక్సెస్ అయిందో అని ఏడాదిన్నర తర్వాత చూసుకుంటే.. సోషల్ మీడియాలో ఊహా లోకపు పోరాటం తప్ప ప్రత్యక్షంగా చేసిందేమీ ఉండదు. ఆ పార్టీ పూర్తిగా సోషల్ మీడియా మీద ఆధారపడింది. రజతోత్సవసభను నిర్వహించారు కానీ.. అదో బహిరంగసభగా మారింది కానీ.. కార్యకర్తల్లో ఊపు తేలేకపోయింది. సోషల్ మీడియాలో ఓ ప్రత్యేకమైన ఊహా లోక్రం క్రియేట్ చేసుకుని రేవంత్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిపోయిందని.. రేవంత్ హైకమాండ్ కు దూరమయ్యారని.. ఎమ్మెల్యేలు రేవంత్ కు దూరమయ్యారని.. కథనాలు రాసుకుని సంతృప్తి చెందుతున్నారు. చివరికి ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా WWF ఫైట్లను కార్లలో చేసుకున్నారని రాసుకుని నవ్వుకుంటున్నారు. ఇలాంటివే అధికార పార్టీపై పోరాటం అనుకుంటున్నారు. బీఆర్ఎస్ ఉన్న పరిస్థితుల్లో చేయాల్సిన పోరాటం ఇది కాదు. కానీ అదే చేస్తున్నారు.**విపక్ష పార్టీలు బలంగా ఉండాలి.. పోరాడాలి !..** విపక్ష పార్టీలు రాజకీయం చేయాలి.. ఆ రాజకీయం ప్రజల కోణంలో ఉండాలి. రాజకీయకోణంలో ఉండకూడదు. ప్రజల కోసం రాజకీయాలు చేయాలి. కానీ ఈ రెండింటి మధ్య గ్యాప్ ను తెలుగు రాష్ట్రాలకు చెందిన రెండు ప్రతిపక్ష పార్టీలు అర్థం చేసుకోలేకపోతున్నాయి. రాజకీయం అంటే ఫేక్ న్యూస్ వేసి..సోషల్ మీడియాలో పాలకుల్ని తిట్టించి సంతృప్తి పడటం అన్నట్లుగా సాగిపోతోంది. మారితే తప్ప.. ఈ రాజకీయ పార్టీలకు భవిష్యత్ కనిపించడం కష్టం అనుకోవచ్చు.



## మిస్ వరల్డ్-2025 ఏర్పాట్లపై సీఎం సమీక్ష

మిస్ వరల్డ్–2025 ఏర్పాట్లపై కమాండ్ కంట్రోల్ సెంటర్లో అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. 10న ప్రారంభం కానున్న ఈ పోటీల్లో 120 దేశాలకు చెందిన అందాల భామలు సందడి చేయనున్నారు.

## హ్యాపీ బర్త్ డే అశోక్..

### - లింగారెడ్డి గూడా అశోక్‌కు విషెస్ చెప్పిన మంత్రి శ్రీధర్ బాబు



హ్యాపీ బర్త్ డే అశోక్ అంటూ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యక్తిగత కార్యదర్శి లింగారెడ్డిగూడెం అశోక్ కు విషెస్ చెప్పారు. సోమవారం లింగ రెడ్డి గూడ అశోక్ జన్మదిన పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంత్రి శ్రీధర్ బాబుకు పరిచయం చేశారు. తనకు అన్ని విషయాల్లో చేదోడు వాదోడుగా ఉంటున్న అశోక్ గురించి మంత్రికి విన్నవిస్తు అతని జన్మదినం అని చెప్పగానే మంత్రి శ్రీధర్ బాబు వెంటనే హ్యాపీ బర్త్ డే అశోక్ అంటూ విషెస్ చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా కార్యకర్తకు విషెస్ చెప్పడంతో లింగారెడ్డిగూడెం అశోక్ ఎంతో సంతోషపడ్డారు. మంత్రికి అదే విధంగా ఎమ్మెల్యే శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు

## ఏపీలో నేటి నుంచి ఆధార్ క్యాంపులు



**అమరావతి :**ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి రెండు విడతల్లో ఆధార్ క్యాంపులను నిర్వహించనున్నట్లు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. 2025, మే5 నుంచి 8వ తేదీవరకు ఒక విడత, 12 నుంచి 15వ తేదీ వరకు మరో విడతలో ఈ క్యాంపులను నిర్వహించనున్నట్లు తెలిపింది. 5 నుంచి 7, 15 నుంచి 17 ఏళ్ల మధ్య వయసుగల వారు ఈ ప్రత్యేక క్యాంపుల్లోని సేవలను వినియోగించుకోవాలని సూచించింది.

## పాకిస్థాన్ క్షిపణి ప్రయోగం

పాకిస్థాన్ దేశం మరో క్షిపణి ప్రయోగం చేపట్టింది. 120 కి.మీ రేంజ్లో చేపట్టిన ప్రయోగం విజయవంతమైనట్లు వెల్లడించింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరగ్గా, తొలిసారిగా 450కి.మీ రేంజ్ క్షిపణిని దాయాది దేశం ప్రయోగించింది. తాజాగా మరో క్షిపణి ప్రయోగం చేపట్టింది.




## ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బేరి రామచందర్ యాదవ్







గచ్చిబౌలి డివిజన్ నియర్ గుల్ మోర్ పార్క్ కాలనీ డొమినోస్ బిల్డింగ్ 3 అంతస్తు ఐ కాన్స్ జిమ్ ప్రొప్రైటర్ కె సాయికిరణ్ యాదవ్ ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గుల్ మోర్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసిం, మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం మన ఆరోగ్యం మనం కాపాడుకోవాలి ప్రతి ఒక్కరు ప్రతిరోజు వ్యాయామం చేయాలి అని అన్నారు కార్యక్రమంలో బంజారా మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హనుమంతు నాయక్, నేతాజీ నగర్ కాలనీ కే నరసింహ యాదవ్, కే విట్టల్ యాదవ్, కే యాదయ్య యాదవ్, కే రాము యాదవ్, ఉపాధ్యక్షుడు రాయుడు, బెస్త అంజయ్య, ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రొప్రైటర్ సాయికిరణ్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు మునుముందు ఇంకా వ్యాపార రంగంలో ముందుకు రావాలని అభివృద్ధి సాధించాలని ఆశీర్వదించారు ఐ కాన్స్ జిమ్ ప్రొప్రైటర్ కే సాయి కిరణ్ యాదవ్ సంప్రదించవలసిన సెల్ ఫోన్ నెంబర్ 8096922264,8686480906,9573416183

## టీ.వీ.రంగయ్య నటించి దర్శకత్వం వహించిన అక్షరమే ఆధారం షార్ట్ ఫిలింకు ఉత్తమ సందేశాత్మక లఘు చిత్రం అవార్డ్

- ప్రముఖ సినీ దర్శకులు ముప్పలనేని శివ, సముద్ర చేత ప్రదానం



దర్శక రత్న దాసరి నారాయణ రావుగారి జన్మదినోత్సవం డైరెక్టర్స్ డే సందర్భంగా టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్స్ అసోసియేషన్ మరియు రెయిన్బో చిల్డ్రన్ ఫిలిం సొసైటీ హైదరాబాద్ వారు నిన్న రవీంద్ర భారతిలో దాసరి టాలీవుడ్ ఫిలిం అవార్డ్స్ 2025 పేరిట నిన్న రవీంద్ర భారతి హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి షార్ట్ ఫిల్మ్స్ పోటీలను నిర్వహించించింది. అందులో వివిధ విభాగాలలో దాదాపు వందకు పైగా ఎంట్రీస్ రాగా అందులో నుంచి 10 షార్ట్ ఫిల్మ్స్ ఫైనల్ కు ఎంపిక చేసి రవీంద్రభారతి లో ప్రదర్శించి అందులో గెలుపొందిన వాటికి బహుమతులు అందజేశారు.కాగా టీ.వీ.రంగయ్య.గారు రచించి దర్శకత్వం వహించి తాను ఒక ముఖ్య పాత్రను పోషించి నిర్మించిన 11 నిమిషాల నిడివిగల అక్షరమే ఆధారం షార్ట్ ఫిల్మ్ కు ఉత్తమ సందేశాత్మక చిత్రం గా నిలిచింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో చాలా మంది పిల్లల తల్లిదండ్రులు చదువు విలువ తెలియక తమ పిల్లలను పాఠశాలలకు పంపక పొలం పనులలో పెడుతుంటారని అలా కాకుండా తల్లిదండ్రులకు చదువు విలువ, చదువు లేకుంటే కలిగే ఇబ్బందులను తెలియజేసి పిల్లలను బడికి పంపేట్టుగా మోటివేషన్ కలిగించడమే ఈ ఫిల్మ్ యొక్క సారాంశమని ఇది తాను పనిచేసిన కడియాల కుంట గ్రామంలో గ్రామస్తుల సహకారంతో గ్రామస్తులను స్కూల్ పిల్లలను నటులుగా నటింపజేసి నిర్మించడం జరిగిందని, ఇందులో తనతో పాటు డి.ఎల్.కాంతారావు గ్రామస్థులు రేద్యా నాయక్ సేవ్యా నాయక్, శంకర్ నాయక్ మన్ని, బుజ్జి సందీప్ మంజుల నటించగా రామ చందర్ నిర్మాతగా ఉన్నారు. తాను ప్రదర్శించే, ప్రదర్శింపజేసే నాటకం కానీ ఫిల్మ్ కానీ వినోదంతో పాటు ఏదో ఒక సామాజిక ప్రయోజనం. సామాజిక స్పృహ కలిగి ఉంటాయని తాను బాల కార్మికుల నిర్మూలన, నిరక్షరాస్యత నిర్మూలన, బాల్య వివాహాలు, వరకట్న దురాచార నిర్మూలన, ఉపాధ్యాయ సమస్యల పై దురలవాట్ల వలన కలిగే నష్టాలు, హరిత హారం సాక్షర భారత్ స్వచ్ఛభారత్ లాంటి వాటిపై పలు నాటికలు షార్ట్ ఫిలిమ్స్ రచించి నిర్మించి రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని, నాటకాలలో పలు రాష్ట్ర, జాతీయ అవార్డులు, రివార్డులు గెలుచుకోవడం జరిగిందని ఇప్పుడు ఎలక్ట్రానిక్ మీడియా లో రాష్ట్ర అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రెయిన్బో సంస్థ డైరెక్టర్ మోహన్ గారు రిటైర్డ్ ఎం.ఆర్.ఓ. సత్యానంద్ గారు రిటైర్డ్.ఏస్.ఐ. అరుణకుమార్ వెంకట్ రత్నం క్రోసూరి సుబ్బారావు మెట్రో వార్త ఎడిటర్, బ్రహ్మాచారి ఏం.పై.డి.ఓ. పలువురు సినీ నటులు ప్రముఖులు పాల్గొన్నారు.



**జిహెచ్ఎంసి లక్ష్మీ నగర్ పార్కు అత్తాపూర్ లోఎబిసి లాఫింగ్ క్లబ్'అత్తాపూర్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ నవ్వుల వారోత్సవాల సందర్భంగా హాజరైన డాక్టర్ బి సీతారాం డాక్టర్ శ్రీమతి భానుమతి డాక్టర్ కాళీ వరప్రసాద్ యోగ గురువు బి సుధాకర్ గాయత్రి ప్రొఫెసర్ రాఘవరెడ్డి మాట్లాడుతున్న రచయిత తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు నేదునూరి కనకయ్య**



## రక్షణ శాఖ కార్యదర్శితో ప్రధాని మోడీ భేటీ



రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి చర్చలు జరపడం ఆసక్తికరంగా మారింది. ప్రధానమంత్రి నివాసంలో జరుగిన ముఖాముఖి సమావేశాల్లో పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ప్రస్తుత పరిస్థితిని చర్చించారు. నావికా దళం, భారత వైమానిక దళ అధిపతులను ప్రధాని కలిసిన తర్వాత, రెండు రోజుల్లో ప్రధాని జరిపిన మూడవ ఉన్నత స్థాయి ప్రైవేట్ సమావేశం ఇది. భారతదేశం దాడి చేసినప్పుడు పాకిస్తాన్ ప్రతీకార చర్యలకు సంబంధించి భారతదేశం సంసిద్ధతపై జరుగుతుందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి."మీరు కోరుకునే స్పందన మీకు లభిస్తుంది" అని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ చెప్పిన ఒక రోజు తర్వాత ఈ సమావేశం జరిగింది. ఈ సమయంలో సాయుధ దళాలకు మద్దతు ఇవ్వడం తన కర్తవ్యమని సింగ్ ఆదివారం ఒక సమావేశంలో అన్నారు. ప్రధాని మోదీ రిస్క్ తీసుకునే సామర్థ్యాలను కూడా ఆయన ప్రస్తావించారు. ప్రధాని ఇంతకుముందు సాయుధ దళాల అధిపతులను కలిసి, భారతదేశ సైనిక ప్రతిస్పందన మరియు దాని సమయాన్ని నిర్ణయించడానికి వారికి పూర్తి కార్యాచరణ స్వేచ్ఛను ఇచ్చారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఇండో–పాకిస్తాన్ ఉద్రిక్తతలపై రహస్య సంప్రదింపులు జరుపుతున్న రోజున రక్షణ కార్యదర్శి ప్రధానమంత్రితో సమావేశం కావడం గమనార్హం. UNSCలో శాశ్వత సభ్యుడైన పాకిస్తాన్ అత్యవసర సమావేశాన్ని కోరింది.

## భారత నౌకలను నిషేధించిన పాకిస్థాన్

- పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు
- పాకిస్థాన్ నుంచి దిగుమతులపై, పాక్ నౌకలపై భారత్ నిషేధం
- ప్రతిగా భారత నౌకలను తమ పోర్టుల్లోకి అనుమతించబోమని పాక్ ప్రకటన
- ఇరుదేశాల మధ్య మెయిల్, పార్సిల్ సేవలపై కూడా ఆంక్షలు




పహల్గామ్ ఉగ్రదాడి ఘటన తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. పాకిస్థాన్‌పై భారత్ తాజాగా విధించిన కఠిన ఆంక్షలకు ప్రతిగా ఇస్లామాబాద్ కూడా కీలక నిర్ణయం తీసుకుంది. తమ ఓడరేవుల్లోకి భారత జెండా కలిగిన నౌకల (ఇండియన్ ఫ్లాగ్ క్యారియర్స్) ప్రవేశాన్ని నిషేధిస్తున్నట్లు పాకిస్థాన్ తాజాగా ప్రకటించింది.పహల్గామ్ దాడిలో పర్యాటకులు సహా 26 మంది మరణించిన ఘటన నేపథ్యంలో ఉగ్రవాదులు, వారికి మద్దతిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీనికి అనుగుణంగా జాతీయ భద్రత, ప్రజా విధానాలను దృష్టిలో ఉంచుకొని పాకిస్థాన్ నుంచి ప్రత్యక్షంగా గానీ, ఇతర దేశాల ద్వారా గానీ వచ్చే అన్ని రకాల వస్తువుల దిగుమతిని తక్షణమే నిషేధిస్తున్నట్లు భారత్ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. 2019 పుల్వామా దాడి తర్వాత పాక్ వస్తువులపై 200 శాతం దిగుమతి సుంకం విధించినప్పటికీ, తాజా నిర్ణయంతో పూర్తి నిషేధం అమల్లోకి వచ్చింది.దీంతో పాటు, పాకిస్థాన్ నౌకలు భారత ఓడరేవుల్లోకి ప్రవేశించడాన్ని నిషేధించిన భారత్.. తమ నౌకలు పాక్ ఓడరేవులకు వెళ్లడాన్ని కూడా నిషేధించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీఎస్) తెలిపింది. ఇరు దేశాల మధ్య వాయు, భూ మార్గాల ద్వారా జరిగే మెయిల్, పార్సిళ్ల మార్పిడిని కూడా భారత్ నిలిపివేసింది.భారత్ ఈ చర్యలు ప్రకటించిన కొన్ని గంటల్లోనే పాకిస్థాన్ స్పందించింది. తమ సముద్ర సార్వభౌమాధికారం, ఆర్థిక ప్రయోజనాలు, జాతీయ భద్రతను కాపాడుకునేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నామని పాకిస్థాన్ మారిటైమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పోర్ట్స్ అండ్ షిప్పింగ్ వింగ్ జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు పాకిస్థాన్ వార్తాపత్రిక 'డాన్' నివేదించింది. "భారత జెండా కలిగిన నౌకలు పాకిస్థానీ ఓడరేవులకు రావడాన్ని నిషేధిస్తున్నాం. అలాగే పాకిస్థాన్ జెండా కలిగిన నౌకలు భారత ఓడరేవులకు వెళ్లవు. ఏదైనా మినహాయింపు అవసరమైతే, కేసును బట్టి పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం" అని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసినట్లు డాన్ తెలిపింది.

## తిన్మార్ మల్లన్నను కలిసిన షాద్ నగర్ బీసీ నేతలు

- త్వరలో తిన్మార్ మల్లన్న షాద్ నగర్‌కు రాక



క్యూ న్యూస్ కార్యాలయంలో బీసీ ఉద్యమ పోరాట స్ఫూర్తి ఎంఎల్సీ తిన్మార్ మల్లన్నని బీసీ సేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బీసీలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న రాజకీయ వైఖరులు, అన్యాయాలు, అభివృద్ధిలో బీసీలకు తక్కువ ప్రాధాన్యం వంటి కీలక అంశాలపై ముక్త కంఠంతో చర్చ జరగింది.ఈ నేపథ్యంలో బీసీ పొలిటికల్ జేఏసి కోఆర్డినేషన్ చైర్మన్ హరిశంకర్ గౌడ్, బీసీ జేఏసి నాయకుడు మదర్ నర్సయ్య, రంగారెడ్డి జిల్లా బీసీ సేన ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, యువత అధ్యక్షులు దేశమోని శివ ముదిరాజ్ గారు, షాద్‌నగర్ అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్ర శేఖర్ అప్పగారు బల్వీర్ సింగ్ తిన్మార్ మల్లన్న గారి తో మాట్లాడుతూ షాద్ నగర్ బలంగా బీసీ ఉద్యమం పెరుగుతుందన్న అన్న బీసీ ల దగ్గరకు వెళ్లి మాట్లాడుతున్నాం స్పందన చాలా బాగుంది బీసీలు సహనం కోల్పోతున్నారు. రాజకీయాల్లో మన స్థానాన్ని మనమే పోరాడి సాధించుకోవాలి. కోరికలతో కాదు, పోరాటంతో మాత్రమే బీసీ రాజ్యం వస్తుంది.అని అన్నారు తిన్మార్ మల్లన్న గారు కూడా ధైర్యంగా స్పందిస్తూ %-% "మీరు నిజమైన బీసీ సైనికులు. మీరు చేస్తున్న పోరాటం చూస్తుంటే గర్వంగా ఉంది. ఎప్పుడు, ఎక్కడ మీకు అండగా ఉండాలో చెప్పండి. మీరు మీటింగ్ ఏర్పాటు చెయ్యండి తప్పకుండా వస్తాను. ఇక మీదట మన వర్గాన్ని చైతన్యం చేసి, రాజకీయ శక్తిగా నిలబెడదాం. బీసీల రాజ్యం మనం సాధించాల్సిందే!" అంటూ ఉత్సాహాన్నిచ్చారు.కచ్చితంగ షాద్ నగర్ త్వరలోనే మీటింగ్ ఏర్పాటు చేసి తిన్మార్ మల్లన్నని పిలిపిస్తామని వారు అన్నారు.

# మేడ్చల్ ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం?



**హైదరాబాద్:మే 04:** మేడ్చల్ ఔటర్ రింగ్ రోడ్డుపై సాయంత్రం ఈరోజు ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు.మరో నలుగురు తీవ్రంగా గాయపడట్టు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.....మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర పరిధిలోని ఓఆర్ఆర్ పై బీదర్ నుంచి హైదరా బాద్ వస్తున్న కారు.. ఓ భారీ కంటైనర్ ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు సీట్లో కూర్చున్న యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. వెనుక సీట్లో కూర్చున్న మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని గాయ పడిన వారిని ఆసుపత్రికి తరలించారు. అయితే గాయపడిన వారిలో మరొకరి పరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్టు వైద్యుల సమాచారం. అయితే ఈ ఘటనలో మరణించిన ఇద్దరు.. హైదరాబాద్ లోని మేడి పల్లికి చెందిన యశ్వంత్, బోడుప్పల్ కు చెందిన చార్లెస్ గా పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ప్రమాదానికి గల కారణాలను ఆరా తీస్తున్నారు.

# బీరప్ప స్వామి కామారాతి దేవి ప్రాణప్రతిష్ట కల్యాణ మహోత్సవం

- హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ ఎగ్గే మాలేషం
- పాల్గొన సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ బీఆర్ఎస్ నాయకులు
- ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించిన మాజీ జెడ్పీటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ





రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం లోని ఎస్బిపల్లి (శేరిగూడ భద్రాయిపల్లి) గ్రామం లో బీరప్ప స్వామి కామరాతి దేవి ప్రాణప్రతిష్ట కల్యాణ మహోత్సవం సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ ప్రత్యేక ఆహ్వాన మేరకు హాజరై బీరప్ప స్వామి కామరాతి దేవి ప్రాణప్రతిష్ట కల్యాణ మహోత్సవం పాల్గొన్నారు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం,మాజీ జడ్పి చైర్మన్ అనితా రెడ్డి,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎమ్మెస్ శ్రీలత సత్యనారాయణ ముఖ్య అతిధులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి,కొత్తూరు మున్సిపల్ చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్స్, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు బుచ్చిగూడ వెంకట్ రెడ్డి,జిల్లెల వెంకట్ రెడ్డి,మాదరం నర్సిములు గౌడ్, జె శ్రీనివాస్ గౌడ్, కోస్గి శ్రీనివాస్, సోమ్లా నాయక్, రాజేందర్ గౌడ్,కట్న రవీందర్, అజయ్ నాయక్,గొర్లపల్లి అశోక్,మామిళ విట్టల్, జెట్ట కుమార్,వనం బాలరాజు,తీగపూర్ రమేష్, బాలయ్య, గూడూరు సత్తయ్య, గోవింద్ అశోక్, బండి రాజు, మెండే క్రిష్ణ, పెంటనోళ్ల యాదగిరి,కట్న శ్రీశైలం,జూపల్లి శంకర్, చెట్ల నర్సిములు, యుగేందర్, జంగిలి కుమార్, ఈదులపల్లి నర్సిములు,జూపల్లి శంకర్,కడాల శ్రీశైలం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వారా బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

**జోగులాంబ గద్వాల ప్రతినిధి:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ప్రజావాణి ద్వారా బాధితుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు.సోమవారం ప్రజావాణి పురస్కరించుకొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని, బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.వచ్చిన పిర్యాదులలో చీటింగ్ కు సంబంధించి -02 పిర్యాదులు.భూ వివాదాలకు సంబంధించి -01 పిర్యాదు.గడ్డివాము కు నిప్పు అంటుకోవడం పై అనుమానాలు ఉన్నాయని -01ఇతర అంశాలకు సంబంధించి - 04



# కన్వా శాంతి వనంకు విచ్చేసిన కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరి, కిషన్ రెడ్డిలను మరియు ఎంపీ అరుణమ్మలకు స్వాగతం

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



షాద్ నగర్ నియోజకవర్గంలో కన్హా శాంతి వనంలో నిర్వహిస్తున్న బయోకచర్ సెంటర్ ఆఫ్ ఎక్లెన్స్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన బిజెపి కేంద్రమంత్రివర్యులు నితిన్ గడ్కారి, కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణమ్మలకు బిజెపి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, ఘనంగా స్వాగతించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, విజయ్ బాస్కర్, చేగు సుధాకర్ అప్ప, అత్తాపురం మహేందర్ రెడ్డి, అనిల్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, శ్రీరామ్ రెడ్డి, బోయ అశోక్, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు..

# కన్వా శాంతి వనంకు విచ్చేసిన కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరి మరియు కిషన్ రెడ్డిను స్వాగతించిన శ్రీవర్ధన్ రెడ్డి అందే బాబయ్య



షాద్ నగర్ నియోజకవర్గం లో కన్హా శాంతి వనం లో నిర్వహిస్తున్న బయోకచర్ సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన బిజెపి కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరి గారు మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి, ఎంపీ డీ కే అరుణ, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిగార్లను జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య ఘనంగా స్వాగతించారు. వారితో పాటు పి.విష్ణువర్ధన్ రెడ్డి, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్,అంజన్ కుమార్ గౌడ్, భూపాల చారి, వెంకటేష్ గుప్త,మనోహర్ రెడ్డి, యువ మోర్చా కార్యదర్శి ప్యాట అశోక్, విజయ్ కుమార్, అరవింద్ చారి, మల్చలం రాము, సుధాకర్ అప్ప, మహేందర్ రెడ్డి, శివలింగం, ప్రశాంత్ , గోవర్ధన్ రెడ్డి,తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములవ్వండి..

- కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు రవీందర్ రెడ్డి
- గ్రామ పంచాయతీకి విధీ లైట్లు బహుకరణ
- ఇతర అవసరాలకు ఐదు వేల ఆర్థిక సహాయం



గ్రామాభివృద్ధి లో అందరూ భాగస్వాములవ్వాలని కాంగ్రెస్ మండల యువ నాయకులు రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని చిల్కమర్రి గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి కి కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు రవీందర్ రెడ్డి ఇరవై వీధి లైట్లు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో నిధులు లేక కార్యదర్శులు ఎన్నో అవస్థలు పడుతున్నారని, అందుకే నా సొంత డబ్బులు చెల్లించి వీధిలైట్లు అందజేశానని తెలిపారు. గ్రామ సమస్యలే నా సమస్యలుగా గుర్తించి మరిన్ని పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నానని వివరించారు. గ్రామంలో వీధి దీపాలు లేక ప్రజలు అంధకారంలో ఉండడం చూడలేక వీధి దీపాలు అందజేశానని తెలిపారు. ఏ పని చేసినా గ్రామ ప్రజలకు చిరస్థాయిగా నిలిచే విధంగా చేయాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా గ్రామాభివృద్ధి కి కృషి చేయాలని అన్నారు.ఎంత ఎత్తుకు ఎదిగిన పుట్టి పెరిగిన గ్రామాన్ని మరవకూడదని, ఎదో ఒకరూపంలో గ్రామానికి రుణపడి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాం చంద్ర రెడ్డి, అమరెందర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కేశవులు,మాజీ వార్డు సభ్యులు నరేష్,బుచ్చిరెడ్డి, సాయి రెడ్డి,సంజీవ రెడ్డి,నర్సింహారెడ్డి, కరుణాకర్,అంతారం బాలయ్య, ఆంజనేయులు, కన్నా, భీమోజీ, యాదయ్య,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# మండలంలో ప్రారంభం అయిన రైతు నమోదు ప్రక్రియ



**తెలుగు వెలుగు:** ఏర్గట్ల మండలం నిజామాబాద్ జిల్లా లోని గుమ్మిర్యాల్,ఏర్గట్ల గ్రామలలో ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా రైతుల నమోదు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానంలో ప్రారంభించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్ తెలిపారు.ఈ ప్రక్రియ నెల రోజుల పాటు కొనసాగుతుందని మీ గ్రామాలకు వచ్చే ముందు సమాచారం ఇచ్చి రిజిస్ట్రీ చేస్తామని సూచించారు.ఈ ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా ప్రతి రైతుకి 11 అంకెల గుర్తింపు సంఖ్య తో గుర్తింపు కార్డులు ఇస్తారని ఇవి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల అమలు కోసం ఉపయోగ పడుతుందని తెలిపారు. కావున రైతు సోదరులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రక్రియ కోసం రైతులు తమ వెంట ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, మొబైల్, తీసుకొని వెళ్లి వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించాలని తెలిపారు





# కన్వ శాంతి వనంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి స్వాగతం పలికిన బీజేపీ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్

షాద్ నగర్ నియోజకవర్గం లోని కన్వ గ్రామపంచాయతీ లోని కన్వ శాంతి వనానికి విచ్చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి గారికి ఘనంగా స్వాగతం పలికిన బిజెపి జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, షాదనగర్ బీజేపీ ఇంచార్జి అందె బాబయ్య, అంజన్ కుమార్ యాదవ్, మల్ల రెడ్డి, మెండే నగేష్, కమ్మరి భూపాల్ చారి,కక్కునూరి వెంకటేష్ గుప్తా, కందురీ మనోహర్ రెడ్డి, ప్యాట అశోక్, రాము, అరవింద్ చారి, అశోక్, సుధారప్ప శివ లింగం, అంబటి శ్రీశైలం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..





నందిగామ మండలం చేగూర్ గ్రామం కాన్హా శాంతి వనానికి విచ్చేసిన ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తిమ్మాపూర్ చెక్ పోస్ట్ వద్ద ఘన స్వాగతం పలికిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పాలమూరు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తదితరులు.

# లేమామిడి జంగం శేఖరయ్య మృతి బాధాకరం

**- బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్**



అనారోగ్యంతో మృతి చెందిన కేశంపేట మండలం లిమామిడి గ్రామానికి చెందిన శేఖర్ అయ్యగారి మృతి బాధాకరమని బీఆర్ఎస్ యువ నాయకులు రవీందర్ యాదవ్ గారు అన్నారు. ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి, పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీశైలం గౌడ్, వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, నాయకులు జమాల్ ఖాన్, మన్మథ రెడ్డి, వెంకటయ్య, రామకృష్ణ తదితరులు ఉన్నారు

# పాటల పల్లకిలో మురిసి.. సంగీత జడిలో తడిసి..

● గ్రామీణ కళలకు ప్రాణం పోసిన వాయిస్ ఆఫ్ జర్నీ.. ● పేరు మోసిన గాయకులతో పాటు, గ్రామీణ కళాకారులకు అవకాశం.. ● పాటలతో తడిసి ముద్దయిన పిల్లలు, పెద్దలు ● వర్తమాన గాయకులకు చక్కని వేడుక.. ● ఎలివేట్స్ ఆన్ లిమిటెడ్ ఎంటర్టైన్మెంట్ వేడుక.. ● అద్భుత కార్యక్రమానికి రాజధాని వేదిక ● షాద్ నగర్ టూ హైదరాబాద్ ● ముఖ్య అతిథులుగా హాజరైన సినీ నటుడు టార్జాన్, సెన్సార్ బోర్డు సభ్యులు చెంది మహేందర్ రెడ్డి





























పాటల పల్లకిలో ఊరేగే చిరుగాలిలో.. పాడుతా.. తీయగా.. చల్లగా.. అంటూ నా పాట పంచామృతం అని తన శక్తిని తాను నమ్ముకుంటూ.. కోకిలమ్మ కొత్త పాట పాడినట్లు.. రాగమయి రావే.. అనురాగమయి రావే.. అని తమ ప్రతిభను ఆహ్వానించుకుంటూ.. చక్కనైన గీతాలను ప్రాణం పోశారు.. స్వచ్ఛమైన సంగీతాన్ని చెవులారా ఆస్వాదించేలా తమ సత్తా చాటారు. ఎలివేట్స్ ఆన్ లిమిటెడ్ ఎంటర్టైన్మెంట్ వారి ఆధ్వర్యంలో వాయిస్ ఆఫ్ జర్నీ షాద్ నగర్ టు హైదరాబాద్ పేరిట జరిగిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకుంది. గ్రామీణ కళాకారులకు, వారిలోని అద్భుతమైన ప్రతిభకు ప్రాణం పోసింది. కళలకు మరణం లేదు.. కళాకారులకు విరామం లేదు.. అని నిరూపించిన అచ్చమైన, అత్యంత స్వచ్ఛమైన ఈ కార్యక్రమానికి తెరతీస్తే..

**సంగీత సామ్రాజ్యం..** నిజమే.. వాయిస్ ఆఫ్ జర్నీ షాద్ నగర్ టు హైదరాబాద్ పేరిట వర్తమాన గాయని గాయకులను ప్రోత్సహించే ఉద్దేశంతో హైదరాబాద్ కు చెందిన ఎమ్ఎస్ఎన్ రావు, బాంధవీ దంపతులు, స్థానిక కళాకారుడు, అధ్యాపకుడు హరీష్ శర్మల ఆధ్వర్యంలో రాజధాని వేదికగా హయత్ నగర్ లోని ట్రిపుల్ ఏ ఆడిటోరియంలో ఓ సంగీత సామ్రాజ్యాన్నే సృష్టించారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన 30 మంది సంగీత కళాకారులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. తమ ప్రతిభతో పేరుగాంచిన కళాకారులతో పాటు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వర్తమాన కళాకారులకు అవకాశం కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని సర్వాంగ సుందరంగా రూపొందించారు. అద్భుతమైన సంగీత సాంకేతికత ఉన్న ఈ ఆడిటోరియంలో అసమాన ప్రతిభ కలిగిన గాయని గాయకులు తమ ప్రతిభను చాటారు. ఆణిముత్యాలు వంటి పాటలను చూసేవారికి అందించారు. అసమాన ప్రతిభ కలిగిన గాయని గాయకులు పాడిన పాటలు గ్రామీణ కళాకారులకు స్ఫూర్తిగా నిలిచాయి.

**సంగీత సంగ్రామం..** నిజమే చక్కనైన సంగీతం వినిపించే కళాకారుల మధ్య ఒక ఆరోగ్యకరమైన సంగీత సంగ్రామమే ఇక్కడ జరిగిందని చెప్పాలి. ముఖ్యంగా పోలీసు శాఖకు చెందిన గంగాధర్, అపర్ణ పాడిన చీకటి వెలుగుల కౌగిటిలో చిందే కుంకుమ వన్నెలు.. ఏకమైన హృదయాలలో విరిసే బంగరు రంగులు.. అంటూ శ్రావ్యమైన సంగీతాన్ని చెవులకు అందించారు. దేవులపల్లి వారి అక్షర అల్లికను మరోసారి కళ్ళకు కట్టారు. ఇక ఇక వరుణ్ మానస కలయికలు స్వర్ణకమలం చిత్రం నుండి పాడిన పాట సభను ఆద్యంతం ఆకట్టుకుంది. జర్నలిస్టు కేపీ నువ్వు మల్లెతీగ నేను తేనెటీగ.. కాశీ విశ్వనాథ.. తండ్రి విశ్వనాథ.. మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు.. లాంటి పాటలతో ఆకట్టుకోగా, విజయవాడకు చెందిన కళాకారురాలు రోజా ప్రసన్నలత ఈల పాటలతో కార్యక్రమాన్ని మరో కోణంలో రక్తి కట్టించారు. ఇక చిన్నారులు బ్రాహ్మణి, వరలక్ష్మి పాడిన లవకుశల పాట ఎంతగానో ఆకట్టుకుంది. మధులిక, జగదీశ్వర్ రెడ్డిల ఓ బంగారు రంగుల చిలక పాట ఆకట్టుకుంది.సురేందర్ పాడిన అబ్బనీ తీయని దెబ్బ, శ్రీరాణి పాడిన పరిమలించు పున్నమిలో, డివివిఎస్ నారాయణ, ఆర్.సి పాడిన తెలుగు హిందీ, కన్నడ బహుభాషా పాటలు ఎంతగానో పులకరించాయి. హరీష్ శర్మ పాడిన తనివి తీరలేదే పాట ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ప్రాణం పోసిన ఎమ్మెస్ ఎన్ రావు, భార్గవి జంట సంక్రాంతికి వస్తున్నాం చిత్రంలోని సంక్రాంతి పాటతో ఈలలు, స్టెప్పులు వేయించారు. వీరే కాకుండా వరుణ్, కన్నా, ప్రేమ రాజ్, సురేందర్, వేణుగోపాల్, జగదీశ్వర్ రెడ్డి, యోగానంద తదితరులు ఆలపించిన గీతాలు హృదయాలను దోచుకున్నాయి. వరుణ్ పాడిన మీరే రంగుమే రంగునేవాలీ పాట సభలో చప్పట్లు కొట్టించింది. కవులు రాసిన అందమైన అక్షరానికి, సినీ సంగీత కళాకారులు తమ సంగీతంతో ప్రాణం పోస్తే, గాయకులు వాటిని సజీవంగా జన హృదయాల్లో నిలిపారు. అలాంటి అద్భుతమైన గీతాలను మరోసారి జన హృదయాల్లో జొప్పించి, అలనాటి అసమాన గాయకుల స్థాయిలో మెప్పించిన ఈ కార్యక్రమం అపూర్వం.. అభినందనీయం.

**కళలకు వెలిగే లక్ష్యం..** కళలకు చక్కని వెలుగును తీసుకురావాలన్న లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి తమ ప్రతిభను చాటిన కళాకారులకు కృతజ్ఞతలు. ఎమ్మెస్ ఎన్ రావ్, బాంధవి దంపతులు

**పాట వెలగాలి..** ప్రపంచంలో ఉన్న విభిన్నమైన కళలలో పాట ప్రముఖమైనది. కవులు, సంగీత కళాకారులు, గాయకుల కృషితోనే ఇది వెలుగులోకి వస్తుంది. **అలాంటి పాట గొప్పతనం ప్రపంచానికి తెలియాలన్నదే లక్ష్యం హరీష్ శర్మ ...**

**అద్యంతం జనరంజకం..** ఇలాంటి కార్యక్రమాలు ఆద్యంతం జనరంజకంగా ఉంటాయి. చూపరులను చక్కగా ఆకట్టుకుంటాయి. ఇక్కడ కూడా ఏమాత్రం తగ్గకుండా వర్తమాన కళాకారులు తమ సత్తా చాటడం అభినందనీయం. టార్జాన్, సినీ నటుడు

**చాలా సంతోషం..** మన భారతీయ కళలు ఎంతో గొప్పవి. ఆయా రంగాల్లో నిపుణులైన కళాకారులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా తరచూ తమ సత్తా చాటుతూనే ఉన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. కళాకారులకు అభినందనలు.చెంది మహేందర్ రెడ్డి, సెన్సార్ బోర్డు సభ్యులు, సీనియర్ న్యాయవాది

**కళలు ప్రాణం.. అందుకే సహకారం..** చిన్నతనం నుంచి కలలు అంటే నాకు ఎంతో మక్కువ. ఇలాంటి కార్యక్రమాలు ఎక్కడ ఉన్న నా వంతు సహకారాన్ని అందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటాను. ఈ కార్యక్రమంలో నేను కూడా భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఎంతో అద్భుతమైన గీతాలను పాడిన వర్తమాన కళాకారులు మంచి భవిష్యత్తును అందుకోవాలని ఆశిస్తున్నాను. కేపీ, జర్నలిస్ట్

---

## ఉద్యోగ సంఘాలకు ప్రజా సమస్యలు పట్టవా...

● యుద్ధం ఎవరిపైన ప్రజల పైన..?

● ఆర్థికమాన్యంలో ఉందని తెలిసి ధర్నాల..

● ఉద్యోగ సంఘాలు ఆలోచించాలి..

● మీరు బాధ్యత మరిస్తే సమాజం సహించదు రేవంత్ రెడ్డి

● ప్రతిపక్షాల ఉచ్చులో పడవద్దు రేవంత్ సూచన...



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** తమ సమస్యల పరిష్కారం కోసం పోరు బాటపడతామని ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్లజేఏసీ చేసిన ప్రకటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఘాటుగా స్పందించారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్లరాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని ఇలాంటిపరిస్థితుల్లో ప్రభుత్వానికి సహకరించాల్సిన ఉద్యోగసంఘాల నాయకులు సమరం అంటున్నాయని మీయుద్ధం ఎవరిపై అని అగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రజనాభాలో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు కలిపితే 2శాతం మంది ఉంటారు. మరి 98 శాతం ఉన్నప్రజలపై మీ యుద్ధమా అని ప్రశ్నించారు. ఉద్యోగసంఘాలకు బాధ్యత లేదా మీరు బాధ్యత మరిస్తేసమాజం సహించదన్నారు. సమస్య ఉంటేచర్చించుకుందామని ఉద్యోగ సంఘాలకు సీఎంవిజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాన్ని అస్థిర పరచాలనిరాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని రాజకీయపార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగామారొద్దన్నారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్నవ్యవస్థ కుప్పకూలుతుందన్నారు.

## రైతుల కోసం అన్నదాత సుఖీభవ కేంద్ర కొత్త పథకం

● ఈ పథకం కౌలు రైతులకు కూడా వర్తిస్తుంది

● సంవత్సరానికి ?20,000 చొప్పున పీఎం కిసాన్

● సంవత్సరానికి మూడు విడతలుగా... ● ప్రతి రైతు అన్నదాత సుఖీభవ వెబ్సైట్లో నమోదు చేసుకోవాలి ● తహసిల్దార్ మండల వ్యవసాయ అధికారులు ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి...

సొంత భూమి ఉన్న రైతులే కాదు, కౌలు రైతులకూ 'అన్నదాత సుఖీభవ' పథకం కింద సాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో రైతు కుటుంబానికి 3 విడతల్లో రూ.20 వేల చొప్పున అందజేయనుంది. 'పీఎం కిసాన్' కింద ఇచ్చే రూ.6 వేలతో కలిపి ఈ మొత్తాన్ని జమ చేయనుంది. అటవీ భూములపై హక్కు కలిగిన(ఆర్డీఎస్ఆర్) వారినీ అర్హులుగా గుర్తించనుంది. వ్యవసాయ, ఉద్యాన, పట్టు సహాయకులతోపాటు తహసీల్దారు, మండల వ్యవసాయాధికారి తమ పరిధిలోని రైతుల వివరాలను పరిశీలించి, ధ్రువీకరించిన అర్హుల జాబితాలను ఈ నెల 20లోగా 'అన్నదాత సుఖీభవ' వెబ్సైట్లో నమోదు చేయాలని సూచించింది. పథకం అమలుకు సంబంధించి వ్యవసాయశాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది.భర్త, భార్య, కుటుంబ యూనిట్/భర్త, భార్య, పిల్లలతో కూడిన కుటుంబం యూనిట్గా పథకం అమలు చేయనుంది. పిల్లలకు వివాహమైతే వారిని ప్రత్యేక యూనిట్గా పరిగణించి సాయం అందిస్తారు. వ్యవసాయ, ఉద్యాన, పట్టుకు సంబంధించిన పంటల సాగుదారులకూ పథకంరాజ్యాంగబద్ధ ఉన్న ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ ఉద్యోగులకు, ఆర్థికంగా ఉన్నవారికి ఈ పథకం వర్తించదు...ఆర్థికంగా ఉన్నత స్థానాల్లో ఉన్న వారికి పథకం వర్తించదు. తాజా, మాజీ లోక్సభ, రాజ్యసభసభ్యులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, శాసనమండలి సభ్యులు, మేయర్లు, జడ్పీ ఛైర్ పర్సన్లు తదితర రాజ్యాంగబద్ధ పదవులు నిర్వహించిన/



నిర్వహించే వారు అర్హులు కాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, కార్యాలయాలు, శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థల్లో శాశ్వత ప్రాతిపదికన పనిచేసేవారికీ పథకం వర్తించదు. నెలకు రూ.10 వేలు, ఆపైన పెన్షన్ తీసుకునే వారూ అర్హులు కాదు. మల్టిటాస్కింగ్ స్టాఫ్, క్లాస్-4, గ్రూప్ డి ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చారు.వైద్యులు, ఇంజినీర్లు, న్యాయవాదులు, ఛార్టర్డ్ అకౌంటెంట్లు, ఆర్కిటెక్టులు, నమోదైన ఇతర వృత్తి నిపుణులూ అర్హులు కాదు. గత సంవత్సరంలో పన్ను చెల్లించిన వారూ పథక ప్రయోజనాలు అందుకోలేరు. వ్యవసాయ భూముల్ని వ్యవసాయేతర భూములుగా మార్చినా పథకం వర్తించదు



# కేంద్రం "ఖానూన్" మార్చే కుట్రలు

- దేశాన్ని రక్షించుకునే బాధ్యత మనందరిదీ
- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- కోనాయిపల్లి సంతాపూర్ గ్రామాల్లో జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాలు
- ఏడాదిలో ఎంతో చేశాం.. మరో నాలుగేళ్లలో చాలా చేస్తాం
- కొందరు "సన్నాసులు" మాట్లాడే మాటలు నమ్మొద్దు

కేంద్రం "ఖానూన్" మార్చే కుట్రలు చేస్తుందని, బిజెపి కుట్రల నుండి దేశాన్ని రక్షించుకునే బాధ్యత మనందరిదనీ కాంగ్రెస్ పార్టీ అందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రను గ్రామాల్లో ఏర్పాటు చేసి వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం వచ్చిందని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" స్పష్టం చేశారు. సోమవారం కేశంపేట మండలం కోనాయిపల్లి సంతాపూర్ గ్రామాల్లో జరిగిన జై బాపు జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలతో కలిసి పాదయాత్ర చేశారు. జై బాపు జై భీం అంటూ నినాదాలు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నివాళులు అర్పించారు. అనంతరం గ్రామాల్లో ఏర్పాటైన సభలో మాట్లాడుతూ.. బిజెపి కేంద్ర ప్రభుత్వం ఖానున్ మార్చే కుట్రలు చేస్తుందని రాజ్యాంగ సవరణ ద్వారా వారికి అనుకూలంగా పరిపాలన మార్చుకునే ప్రయత్నం చేస్తుందని, భారతదేశన్ని ఏక చత్రాధిపత్యంతో పాలించేందుకు రాజ్యాంగం అడ్డుగా ఉందని భావిస్తుందని విమర్శించారు. వారి కుట్రలను కాంగ్రెస్ పార్టీ సాగనివ్వబోదని అందుకే గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాల రూపంలో ప్రజలను చైతన్యవంతం చేసి కేంద్రంపై లడాయి చేస్తామని హెచ్చరించారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యపరిచే కుట్రలు చేస్తే సహించేది లేదని అన్నారు. కులమత జాతి వర్గ విభేదాలను రెచ్చగొట్టి భారతదేశాన్ని ముక్కలు చేసి పాలించేందుకు బిజెపి కుట్ర పన్నుతోందని ఈ సందర్భంగా వివరించారు.






**ఏడాదిలో ఎంతో చేశాం...**కోనాయిపల్లి సంతాపూర్ గ్రామాల్లో జరిగిన సభల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు గురించి ప్రజలకు వివరించారు. గెలిచిన ఏడాదిలోనే మహిళలకు పెద్దపీట వేసి ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని, పేదలకు 500లకు సిలిండర్, నిరుపేదలకు ఉచిత కరెంటు, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ, గిరిజనుల ఆత్మగౌరవమైన గోర్ బోలి భాషకు చట్టబద్రత లాంటి ఎన్నో కార్యక్రమాలను తీసుకోవచ్చామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి కార్యక్రమాలు నిత్యం కొనసాగుతున్నాయని, ఆరోగ్యశ్రీ ద్వారా పేదల ప్రాణాలను కాపాడుతున్నామని ఇంకా చెప్పుకోదగ్గ అభివృద్ధిలో భాగంగా నిరుపేదలకు సన్నబియ్యం సరఫరా చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన గొప్ప మనసును చాటుకున్నారని అన్నారు. పేదలకు లాభం జరుగుతుందంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంత సహసాన్నైనా ఎదుర్కొంటారని ఈ సందర్భంగా తెలిపారు. కొందరు సన్నాసులు అడ్డదిడ్డంగా మాట్లాడుతుంటారని వాటిని పట్టించుకోవద్దని తెలిపారు. ఏడాదిలో ఎంతో చేశామని మరో నాలుగేళ్లలో మరింత అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మంచి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, షాద్ నగర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కె. శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగు శంకర్, కొత్తపేట ఎండి ఉస్మాన్, కళ్ళ సాయులు, మామిడి అంజయ్య, అన్నంగారి బాలరాజ్, రఘు గౌడ్, పుట్నాల రాజు, జంగయ్య, మల్లేష్, కుంటి కృష్ణ, రాజు, పుట్నాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు..



## షాద్ నగర్ ఏడిఏ రాజరత్నంకు పదోన్నతి

**- నారాయణపేట జిల్లా డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి**



షాద్ నగర్ ఏడీఏ గా 2018 నుండి విధులు నిర్వహిస్తున్న రాజరత్నంకు పదోన్నతి లభించింది. డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి రావడంతో అగ్రికల్చర్ టెక్నాలజీ (ఆత్మ) పీడీగా నారాయణ పేట జిల్లాకు బదిలీ అయ్యారు. రాజరత్నం సౌమ్యుడిగా పేరు తెచ్చుకొని నియోజకవర్గ రైతుల మననాలు పొందారు. రైతులకు మంచి సేవలు అందించడంలో అధికారి రాజారత్నంకు పేరు ఉంది. సుదీర్ఘకాలం పాటు ఆయన ఈ నియోజకవర్గంలో విడిగా సేవలు అందించిన దాఖలాలు ఉన్నాయి.

## తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తి గిరిజా ప్రయదర్శినికి నివాళులు అర్పించిన మెట్ పల్లి బార్ అసో సియేషన్

**కోరుట్ల మే 5:** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి గిరిజా ప్రయదర్శిని ఆకస్మిక మృతి పట్ల సోమ వారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆ ధ్వర్యంలో సంతాప సభ నిర్వహించా రు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తాను మంథని జూనియర్ సివిల్ జడ్జిగా పనిచే సినప్పుడు కరీంనగర్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జిగా వున్నా ప్రియదర్శిని అందించిన సహకారం,ప్రోత్సాహం మరువలేనిది అ న్నారు.ఆమె ఆకస్మిక మృతి జీర్ణం చేసు కోలేకపోతున్నామనీ ఈ సందర్భంగా కు టుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం వ్య క్తం చేసారు.మెట్ పల్లి సబ్ కోర్టు ఏర్పా టు లో కూడా ఆమె పాత్ర అమోఘం అ ని మేడం చొరవ చూపకుంటే ఇప్పటికీ మెట్ పల్లి స బ్ కోర్టు ఏర్పాటు అయ్యుం డేది కా దని మాజీ బార్ అసోసియేషన్ అ ధ్యక్షులు గడ్డం శంకర్ రెడ్డి గుర్తు చేసా రు. ఆమె చేసిన సేవల గూర్చి సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు,వెంకట నర్సయ్య,వెంకట స్వామి లు వివరించారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పసు నూరి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు తోగిటి రా జశేఖర్,గజేల్లి రామ్ దాస్,పడిగేలా శ్రీని వాస్,యుద్ధవీర్, బర్ల లక్ష్మణ్, సోమ భూ మేశ్వర్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## గనిపై అంబులెన్స్ సౌకర్యం కల్పించండి: టిబిజికెఎస్

**గోదావరిఖని: మే 05:** ఆర్జీ1, జిడికె11 ఇంక్లైన్ గని పై టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్ ఆధ్వర్యంలో సోమవారం 24 గంటలు అత్యవసర సేవలకు అంబులెన్స్ ను వెంటనే గనిపై ఏర్పాటు చేయాలని గని మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు ఎవరైనా గనిలో అస్వస్థతకు గురైనప్పుడు, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వెంటనే హాస్పటల్ కు చేరవేయలేక అంబులెన్స్ వచ్చేవరకు వేచి చూడడం జరుగుతుందని, బాదితుడిని 30నిమిషాలు ఆలస్యంగా హాస్పిటల్ కి తరలించడం ద్వారా సరైన సమయంలో బాధితునికి చికిత్స చేయలేక పోతున్నారని అన్నారు. చికిత్స అందలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులను దృష్టిలో పెట్టుకొని వెంటనే గనిపై ఏర్పాటు చేసి మూడు షిఫ్టులలో అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

# అంతరాష్ట్ర మోటర్ సైకిల్ దొంగ అరెస్ట్

**తెలుగు వెలుగు ప్రతినిధి అశ్వారావుపేట:** అశ్వారావుపేట పోలీసుల వాహన తనిఖీలలో అంతరాష్ట్ర మోటారు సైకిళ్ళ దొంగపట్టుబడ్డాడు. ఈ మేరకు దొంగను, దొంగిలించబడిన వాహనాలను సోమవారం డిఎస్పీసతీష్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద మీడియా ముందు హాజరుపర్చారు. డిఎస్పీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం స్థానిక ఎస్సైఅఖిల తన సిబ్బందితో భద్రాచలం రోడ్డులో పెట్రోల్ బంకు సమీపంలో వాహనతనిఖీలు చేస్తుండగా పేటలో దొంగిలించిన మోటారు సైకిల్‌తో పరారౌతున్నవ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. సదరు వ్యక్తి ఎపిలో ఏలూరుజిల్లా, జంగారెడ్డి గూడెం మండలానికి చెందిన ఆటో డ్రైవరు గా పనిచేసేముత్యాల.గణేష్‌గా గుర్తించారు. ఈ క్రమంలో పోలీసులు తమద్కైన శ్కెలిలోవిచారించగా 10 మోటారు సైకిళ్ళు దొంగతనం చేసినట్లుగా చెప్పి ఇందులోఆశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిదిలో3, ధమ్మపేట పోలీస్ స్టేషన్‌పరిదిలో 1, పక్క రాష్ట్రం అయిన ఎపిలోని తడికలపూడి పోలీస్ స్టేషన్‌పరిదిలో 6 దొంగిలించినట్లు తెలిపాడు.





గణేష్ మద్యానికి, జల్సాలకు,వ్యసనాలకు అలవాటుపడి వచ్చే ఆదాయం అతని అలవాట్లకు, జల్సాలకు సరిపోకపోవడంతో సుమారు గత 6 నెలల నుండి మోటారు సైకిల్ లను దొంగతనాలుచేస్తున్నాడు. అట్టి మోటారు సైకిల్ లను పోలీసు వారు పంచుల సమక్షంలోస్వాదీన పరుచుకుని ముద్దాయిని రిమాండ్ కు తరలించినారు. తెలంగాణలో దొంగిలించినవి ఆంధ్రాలో, ఆంధ్రాలో దొంగిలించినవి తెలంగాణాలో నెంబర్‌ప్లేట్లు మార్చి అమ్మేందుకు ప్రయత్నం చేయడం, బస్టాండ్, సంతలు, దుకాణలు,రద్దీగా ఉండే ప్రదేశాలలో నిలిపి ఉన్న వాహనాలను నకిలీ తాలపు చెవులతోతస్కరించడమే నిందితుడి పడి అని డిఎస్పీ తెలిపారు. చాకచక్యంగా దొంగను పట్టు కోవడం లో ప్రతిభ కనబర్చిన అశ్వారావుపేట పోలీసులను డిఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సిఐ నాగరాజు, ఎస్ఐలు యయాతిరాజు, అఖిల, క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ నాగేంద ర్రావు, కానిస్టేబుల్ వవేంకటేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శంకర్ పల్లి బిఆర్ఎస్ నాయకులు



**తెలుగు వెలుగు మే 5:** మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి శంకర్ పల్లి మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శంకర్ పల్లి బిఆర్ఎస్ నాయకులు. సోమవారం రోజు జిల్లెల్ల గూడలోని యాస యాదవ రెడ్డి గార్డెన్లో ఏర్పాటుచేసిన సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని, ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.... చేవెళ్ల గడ్డ అంటే గుర్తుకొచ్చే నాయకుడు పట్లోళ్ల ఇంద్రారెడ్డి అని, చేవెళ్ల నియోజకవర్గంతో సబితా ఇంద్రారెడ్డి కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల శ్రేయస్సే, తమ శ్రేయస్సుగా భావించే మంచి మనసున్న సబితా ఇంద్రరెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గం ఏదైనా ప్రజా శ్రేయస్సు ముఖ్యమని భావించే మంచి మనసున్న నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, ప్రముఖ న్యాయవాది ఉపేందర్ రెడ్డి, మహాలింగాపురం మాజీ సర్పంచ్ గండు మాణిక్య రెడ్డి. వ్యాపారవేత్త పార్శి బాలకృష్ణ, మాజీ ఎంపిటిసి రాజు నాయక్, మాజీ ఎంపిటిసి భవాని యాదగిరి, మాచ్చన్న గారి విష్ణు వర్ధన్ రెడ్డి, మాచ్చన్న గారి శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కుమార్, జాఫర్, కొంగల మల్లేష్, నర్సింగ్ రావు, సి వెంకట్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.





# పేటలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్త కార్యక్రమం

**తెలుగు వెలుగు ప్రతినిధి అశ్వారావుపేట:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలుకార్యక్రమాన్ని సోమవారం స్థానిక వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో రైతువేదికలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి విబాబూరావు, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్‌కుమార్, ఎడిఎ రవికుమార్, ఎడిహెచ్ డాక్టర్ ప్రదీప్ తదితరులు పాల్గొని రైతులకు పలుఅంశాలపై అవగాహన కల్పించారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావుమాట్లాడుతూ రైతు సోదరులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలుచేసినప్పుడు తప్పనిసరిగా రసీదులను భద్రపరచుకొని, ఏవైనా సమస్యలువచ్చినట్లయితే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించినట్లయితే రైతులునష్టపోకుండా ఉంటారు అన్నారు. రైతులు తమకు కావలసినటువంటి విత్తనాలు,రసాయనాలు కొనుగోలు చేసేటప్పుడు తమ పంట ఉత్పత్తులను అమ్మేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏళ్ల తరబడి ఒకే పంట వేయకుండా కనీసం మూడుసంవత్సరాలకు ఒకసారి పంట మార్పిడి చేయాలని, పంట మార్పిడి వల్ల భూసారంపెరిగి చీడపీడల ఉధృతి తగ్గి దిగుబడులు పెరిగే అవకాశం ఉందని వివరించారు.అనంతరం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జే హేమంత్ కుమార్‌మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా సిఫార్సు చేసిన మేరఎరువులను వాడాలని, అదే విధంగా యూరియాను భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా తగినమోతాదులో దఫాలుగా కొద్దికొద్దిగా వేసుకోవడం ద్వారా పంట ఏపుగా పెరిగినాణ్యమైనటువంటి దిగుబడును రావటంతో పాటు, చీడపీడల ఉధృతి కూడా తగ్గితద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చు అన్నారు. అనంతరం ఏ డి ఏ రవికుమార్‌మాట్లాడుతూ సాగు వీటిని ఆదా చేసుకునేటువంటి మార్గాలను రైతులకువివరించారు. ఏ డి హెచ్ డాక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ పశు పోషణ పైరైతులు ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ పెట్టాల్సినటువంటి అవసరం ఎంత్కైనా ఉందిఅన్నారు. పశు పోషణ ద్వారా పాలు మరియు పాల ఉత్పత్తులతో పాటు పంట భూములకుకావలసిన, సేంద్రియ పదార్థం కూడా లభిస్తుంది అన్నారు. సేంద్రియపదార్థాన్ని వాడటం ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. చెట్లపెంపకం ద్వారా కలిగే ప్రయోజనాలను అదేవిధంగా ఆయిల్ ఫామ్ తోటల సాగులోపాటించాల్సినటువంటి మెలకువలను గురించి రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కళాశాల, శాస్త్రవేత్తలు అశ్వారావుపేట రైతు సోదరులు, వ్యవసాయ కళాశాలవిద్యార్థులు పాల్గొన్నారు.







## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ, మే 5 :** జఫర్ గడ్ మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి కౌసల్య మృతి చెందడంతో.., ఈ విషయం తెలుసుకుని, సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి నివాసానికి చేరుకొని ఆమె భౌతిక కయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ మాజీ సర్పంచ్ ముప్పిడి యాదగిరి ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి పార్థివాదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి ఆహ్వానించిన గౌడ నేతలు



**హనుమకొండ, మే 5 :** హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు ఇల్లంద గ్రామ గౌడ సంఘం పెద్ద మనుషులు గ్రామం లోని ఈ నెల 12న జరిగే శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి రావాలని ప్రత్యేక ఆహ్వాన పత్రిక ను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కి అందజేశారు. గౌడ సంఘ కుల పెద్ద మనుషులు సమ్మెట సూర్యనారాయణ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ సట్ల సూర్యనారాయణ గౌడ్, గౌడ సంఘ డైరెక్టర్ కత్తి వేణు గౌడ్, వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ ప్రేయర్ హాల్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాల పంపిణీ

**హనుమకొండ, మే 5 :**కాజీపేటలో జీసస్ ప్రేయర్ హాల్ ఆధ్వర్యంలో ప్రతినెల చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సాయంత్రం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్లు సమీపంలో ఉన్న నిరుపేదలకు నిలువ నీడ లేకుండా ఉన్న వారికి ఆహారపొట్లాలు అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ హాజరై నిరుపేదలకు హార పొట్లాలు అందించారు. ప్రతి నెల జీసస్ ప్రేయర్ హాల్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మరియదాసు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో చేయుచున్నాము పేదల ఆకలి తీర్చడానికి నజరేయుడైన ఏసుక్రీస్తు బోధనలను విని మరియదాసు దాతల సహాయంతో ఈ కార్యక్రమం చేపట్టడం హర్షించదగ్గ విషయం అని పసునూరి మనోహర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూరయ్య, సెక్రెటరీ క్రిస్టఫర్, ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, మేకల ఉపేందర్, సి పాల్, దేవర శ్రీనివాస్, పాస్టర్ హెూసయ్య, జవాజి నరేందర్ పాత రవీందర్, పొడిశెట్టి జార్జి, తదితరులు పాల్గొని ఆహార పొట్లాలు అందజేశారు.



## పెహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కూకట్పల్లిలో బీజేపీ నిరసన పాదయాత్ర... పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** అక్రమ వలసదారులకు వ్యతిరేకంగా కూకట్ పల్లి బీజేపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన పాదయాత్రలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, భారత్‌లో గడువు ముగిసినప్పటికీ ఇంకా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ, బాంగ్లాదేశీ రోహింగ్యా వలసదారులను వెంటనే దేశం విడిచిపోవాలని డిమాండ్ చేస్తూ దేశ భద్రతతో కూడిన అంశాల్లో ఎలాంటి రాజీ లేదని, అక్రమ వలసదారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉగ్రవాదం,దేశం విడిచి వెళ్ళిపోయే వరకు అక్రమ వలసదారులకు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందనీ వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు.మేడ్చల్ జిల్లా (అర్బన్) బిజెపి అధ్యక్షుడు ఎస్ మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు,అర్శనపల్లి సూర్యారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య,అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచేర్ల మహేందర్, రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ మరియు డివిజన్ స్థాయి బీజేపీ, బీజేవైయం నాయకులు, కార్యకర్తలు, మోర్చాల విభాగాల ప్రతినిధులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్రమ వలసదారులు భారత్ దేశాన్ని వీడాల్సిందే: ఎస్.మల్లారెడ్డి




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పహల్గమ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం ప్రతిచర్యలకు పూనుకుంది, ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందనీ ఇప్పటికే సింధూ నది జలాలను నిలిపివేయడంతో పాటు భారత దేశంలో ఉంటున్న పాకిస్థానీయుల వీసా గడువును కుదించిన సంగతి తెలిసిందే, ఇక గడువు ముగిసిన తర్వాత కూడా పెద్ద సంఖ్యలో ఉంటున్న పాకిస్థానీయులు, బంగ్లదేశీయులు, అక్రమ చొరబటులైన రోహ్యాంగులను వెంటనే భారతదేశాన్ని వీడాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాలు, ఫ్లెక్సీలు, ప్లెకార్డులు పట్టుకొని ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పహల్గమ్ ఘటన దురదృష్టకరమనీ, ఇది హిందూ సమాజంపై జరిగిన దమనకాండ అని వ్యాఖ్యానించారు. దేశంలో ఎక్కడ ఉగ్రదాడి జరిగినా దాని మూలాలు పాకిస్థాన్ దేశంతో సంబంధాలు ఉంటున్నాయని, అందుకే మోదీ ప్రభుత్వం ఉగ్రవాదం విషయంలో కఠినంగా వ్యవహరిస్తోందని అన్నారు.వీసా గడువు ముగిసిన తర్వాత కూడా పాకిస్థానీయులు, బంగ్లదేశీయులు, అక్రమ చొరబటులైన రోహ్యాంగులను ఇంకా భారత దేశంలోనే ఉండడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భేషరతుగా భారతదేశాన్ని వీడాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకుని అక్రమ వలసదారులను వెనక్కి పంపాలని ఇది మన దేశ భద్రతకు సంబంధించిన విషయమని, భారత పౌరులందరూ ఈ సందర్భంగా బాధ్యతగా వ్యవహరించాలని అనుమానాస్పద వ్యక్తుల ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డెపల్లి రాజేశ్వరరావు, నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్శనపల్లి సూర్యారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచేర్ల మహేందర్, రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ మరియు డివిజన్ స్థాయి బీజేపీ, బీజేవైయం నాయకులు, కార్యకర్తలు, మోర్చాల విభాగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ కుంట పార్కు సుందరి కరణ పనులను సకాలంలో పూర్తి చేయండి: కార్పొరేటర్ రోజా దేవి రంగారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని పటేల్ కుంట పార్క్ లో జరుగుతున్న సుందరి కరణ, మరమ్మత్తులో భాగంగా వాటర్ పౌండ్, వాకింగ్ ట్రాక్, యోగా షెడ్, సీసీ కెమెరాలు మొదలగు పనులను హెచ్ఎండిఏ డిఈ రామారావుతో కలిసి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వాటర్ పౌండ్, వాకింగ్ ట్రాక్ పనులు వర్షాకాలం రాకముందే వీలైనంత తొందరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా అధికారులను కోరారు. అలాగే పటేల్ కుంట పార్కును మరింత సుందరంగా అభివృద్ధి పరిచి ప్రజలకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఇ నైనా శ్రీ, ఆర్కిటెక్చర్ శ్రీలేఖ, స్థానిక పటేల్ కుంట పార్క్ సభ్యులు చెన్నారావు, రవీందర్రావు, జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ నెంబర్ వన్ నుంచి జేఎన్టీయూ వరకు ఉన్న ట్రావెల్స్ రోడ్డు వాణిజ్య సముదాయాలు తొలగించండి..

- మహిళలపై యువతులపై అసభ్యంగా ప్రవర్తిస్తున్న పోకిరిలపై చర్యలు తీసుకోండి...
- కాలనీవాసుల పడుతున్న అవస్థలు తీర్చండి...
- జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించిన కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కెపిహెచ్బి కాలనీలోని రోడ్ నెంబర్ వన్ నుంచి జేఎన్టీయూ వరకు ట్రావెల్స్ రోడ్డులో ఉన్న వాణిజ్య సముదాయాలు వల్ల కాలనీవాసుల ఇబ్బందులు గమనించి ముందుకు వచ్చిన స్వచ్ఛభారత్ అభియాన్ ఫౌండర్ చైర్మన్ మాధవరం కాంతారావు కు పలువురు కాలనీవాసులు సమస్యను వివరించారు. ఇక్కడి ట్రావెల్స్ రోడ్డులో అక్రమంగా వెలిసిన సముదాయాల వల్ల స్థానికుల రాకపోకలకు మరియు పార్కింగ్ కి ఇబ్బంది కలుగుతుందనీ అంతేకాకుండా ఆ వాణిజ్య సముదాయాల్లో రద్దీని ఆసరాగా చేసుకొని మహిళలను పోకిరిలు వేధిస్తున్న పట్టించుకునే నాధుడు లేరని కాలనీవాసులు వాపోయారు. అత్యవసర సమయాల్లో గమ్యస్థానాలు చేరుకోలేక చాలా ఇబ్బంది పడుతున్న స్థానికుల ఇబ్బందులు తీర్చడంలో అధికారులు ముందుకు రావడం లేదన్నారు. ఈ సమస్యలన్నింటినీ గమనించి కూకట్పల్లి బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ అభియాన్ సభ్యులు శ్రీకర్ రావు, వినోద్ గౌడ్, నర్వ పవన్, తోట రమేష్ , సుధా రవి, రేవతి , గోపి, వెంకటరమణ, ఆకుల రాము, లహరి, భగవంత్ రెడ్డి, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు. సమస్యలన్నీ విని తగిన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. సమస్యలపై తగిన చర్యలు తీసుకొని యెడల కాలనీవాసులతో కలిసి ప్రజా ఉద్యమం చేపడతామనీ మాధవరం కాంతారావు హెచ్చరించారు.

## రివ్యూ మీటింగ్‌లో రైతు సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు – వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి, కాకినాడ):** రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు టార్గెట్స్ లేవని బయట మార్కెట్లో అమ్ముకోమని వారే ప్రోత్సహించడం జరుగుతుందని తప్పు రైస్ మిల్లర్లదా? అధికారులదా?అని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిలదీశారు. సోమవారం కాకినాడ జిల్లా కలెక్టరేట్ లో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, ఎమ్మెల్యేలు ఎంపీలతో జరిగిన రివ్యూ మీటింగ్ లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని రైతు సమస్యల పై గళమ్ విప్పారు.కాకినాడ జిల్లా రైతులకు బిక్కవోలు, పందలపాక తదితర ఏరియా రైస్ మిల్లులు అతి తక్కువ దూరంలో ఉన్నప్పటికీ ప్రభుత్వ నిబంధనల కారణంగా ఇరవై అయిదు, ముప్పై కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్దాపురం తదితర ఏరియాలకు అమ్ముకోవాల్సి వేస్తుందని దానిని సడలించి బిక్కవోలు మండలంలో అమ్ముకునే వెసులుబాటు కల్పించమని మొదటి సమావేశంలోనే మంత్రి నాదెండ్ల దృష్టికి వేదిక పరంగా, పర్సనల్ గా కూడా అడగడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు.మంత్రి,ఎంపీ కలెక్టర్ అందరు ఆరోజు భరోసా ఇవ్వడం జరిగిందని రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యే చెప్పారు. అంతేగాక గత శాసనసభ సమావేశంలో కూడా ప్రస్తావించానని కానీ అమలు జరగలేదని ఎందుకు అశ్రద్ధ జరుగుతుందో మంత్రి దృష్టి సారించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు చేస్తున్న తప్పిదాలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని శాసనసభ్యునిగా నేను దీని అంత మాత్రం సహించేది లేదని రైతుకు మేలు జరగాల్సిందేనని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఇక తూర్పుగోదావరి జిల్లాలో అధికారుల స్పందిస్తున్న తీరు సరిగ్గా లేదని రైతు సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే ప్రతిసారి చేసేద్దాం అంటారు తప్ప ఆచరణలో జరగడం లేదని ఇక్కడ విభజించు, పాలించు విధానాన్ని అధికారులు అమలు చేస్తున్నారని మంత్రి దీనిపై గట్టిగా దృష్టి సారించాలని ఏమైనా నల్లమిల్లి సూచించారు. రైస్ మిల్లులు అధికంగా ఉన్న అనపర్తి మండలం పొలమూరులో ధాన్యం కొనుగోలు సరిగ్గా లేకపోవడంతో రైతులు ధాన్యం రాశులను రోడ్డు మీదనే పెట్టుకుని దిక్కులు చూస్తున్నారనే సమాచారం వచ్చిందన్నారు.ధాన్యాన్ని రైతుల వెంటనే అమ్ముకోవాలని చూస్తున్నందువల్లనే సమస్య వస్తుందని అధికారులు చెప్తున్నారని కానీ పొలంలో నుండి బయటకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అమ్ముకోవాల్సిన పరిస్థితి రైతులని ఎమ్మెల్యే నల్లమిల్లి రివ్యూ మీటింగ్ లో వివరించారు. రైతులు ఇబ్బందులు పడకూడదని చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు జరగాలన్నదే నా ముఖ్య ఉద్దేశమని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు.





## అన్నదాన కార్యక్రమం, బ్రహ్మా రధోత్సవం



**కడప మే 05:-** కీర్తిశేషులు ఆలయ వ్యవస్థాపక, ధర్మకర్త జి. సుబ్బరాయుడు గత 29 సంవత్సరాలుగా పాత కడప గ్రామంలో వెలసిన కాలజ్ఞాన సృష్టికర్త సాక్షాత్ దైవ స్వరూపుడైనశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం 8వ తేదీన ఘనంగా జరుగునని కార్యనిర్వాహకులు జి. ప్రదీప్ కుమార్, జి.మణికంఠ, జి. శివకుమార్ లు తెలిపారు. గురువారం ఉదయం11గంటల నుండి అన్నదాన కార్యక్రమం జరుగును. అనంతరం సాయంత్రము గ్రామంలో బ్రహ్మరథోత్సవము నిర్వహించబడును కావున గ్రామ ప్రజలందరూ కూడా ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు అవ్వాలని కోరుతున్నామన్నారు.

## నష్టపోయిన మామిడి రైతులకు భీమా అందించాలి



**రాయచోటి మే 05:-** అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన మామిడి రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఇన్సూరెన్స్ అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి ఆధ్వర్యంలో రైతులు కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేసి కలెక్టర్ శ్రీధర్ చామకూరికి వినతి పత్రం అందించారు సంవత్సరానికి ఒక్కసారి మామిడి పంట వస్తుందని రైతులు ఎంతో ఆశతో ఎదురు చూశారు అయితే మామిడి రైతుకు నిరాశ చేదు అనుభవం ఎదురైంది సుండుపల్లె వీరబల్లె రామాపురం కలకడ గుర్రంకొండ చిన్నమండెం గాలివీడు రాయచోటి మండలాలలో వేల ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి వ్యవసాయంలో గిట్టుబాటు కాదని చాలామంది రైతులు మామిడి తోటలు సాగు చేశారు అయితే మామిడి పంట మూడు సంవత్సరాల నుంచి అరా కొర రావడం వచ్చిన పంట కూడా చేతికి అందకుండా అకాల వర్షాలతో గాలివానలతో ఉన్న పంట కూడా నేలపాలైంది మామిడి తోటల పెంపకానికి లక్షలాది రూపాయలు వ్యయం చేసి బోర్లు వేసి పైపులు డ్రిప్పులు వేశారు కొందరు రైతులు ట్యాంకర్ల ద్వారా మామిడి తోటలకు నీరు తోలారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశానికి రైతులే ఎన్నెముకని ప్రకటనలతో పరిమితం చేస్తున్నారు మామిడి తోటలు నష్టపోయిన రైతాంగాన్ని అధికార పార్టీ నాయకులు కానీ ఆర్టికల్చర్ అధికారులు పరిశీలించకపోవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో రాయచోటి ఏరియా అధ్యక్ష కార్యదర్శులు హరినాధ నాయుడు బాలకృష్ణారెడ్డి కేవీ రమణ చేబేరు పాల్గొన్నారు

## కార్మికుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**పత్తికొండ మే 05:-**కార్మికులు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహనాలు కలిగి ఉంటే వారికి ఎంతో లబ్ధి చేకూరుతుందని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వై మధు బాబు, ప్యానల్ లాయర్లు నగేష్, సూరజ్ నబి, సీనియర్ అడ్వకేట్ రవి ప్రకాష్ అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండలో న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జూనియర్ సివిల్ జడ్జి జోష్ణ దేవి ఆదేశాల మేరకు స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద హమాలీలు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులకు కార్మిక చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి కార్మికుడు భీమా పట్ల అవగాహనలు కలిగి ఉండాలన్నారు. అలాగే ఆటో డ్రైవర్లు సైతం వాహనా రికార్డులు ఇన్సూరెన్స్ కచ్చితంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అన్ని రికార్డులు సక్రమంగా ఉంటే వారికి కార్మిక చట్టాల ప్రకారం న్యాయం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ విద్యార్థి విభాగ్ నియోజకవర్గ అధ్యక్షులుగా సాకే పురుషోత్తం



**ఉరవకొండ మే 05:-** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా ఉరవకొండ పట్టణానికి చెందినటువంటి సాకే. పురుషోత్తంను ఆ పార్టీ నాయకులు నియమించారు. యస్ సీ ఎస్టీ మైనారిటీ సమస్యల సాధనలో ఆయన కీలక పాత్ర పోషించారు.జూడో, కరాటే, తదితరు ఆత్మ రక్షణకు సంబంధించిన విద్య ల్లో ఎందరికో శిక్షణ ఇచ్చారు. వ్యాయామ విద్య లో ఆయనకు ప్రవేశం ఉంది.అందుకే పురుషోత్తం కు నియోజకవర్గ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే శ్రీ విశ్వేశ్వర్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి యువ నాయకులు వై ప్రణయ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకం తో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పేద విద్యార్థుల కోసం పార్టీ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పురుషోత్తం తెలిపారు.

## హోమ్ గార్డు నియామక పత్రం అందచేసిన జిల్లా ఎస్.పి



**కడప మే 05:-** ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎస్.రఘు వర్మ (హెచ్ జి 486) సతీమణి కె. విజయ మేరి కి కారుణ్య నియామకం క్రింద హోమ్ గార్డు గా నియామక పత్రాన్ని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీశైల రెడ్డి పాల్గొన్నారు.

## ప్రపంచ గమనాన్ని మార్చిన గొప్ప సిద్ధాంత కర్త కార్ల్ మార్క్స

- **చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించిన సీఐటీయూ**



**రాయచోటి మే 05:-** మార్క్స్ ఆశయమైన సమసమాజ స్థాపన కోసం ఉద్యమిద్దాం - సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు(ప్రచురణ కొరకు సోమవారం ప్రపంచ గమనాన్ని మార్చిన గొప్ప తత్వవేత్త కార్ల్ మార్క్స్ 207వ జయంతిని పురస్కరించుకుని సోమవారం సిఐటీయూ కార్యాలయంలో మార్క్స్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ, కార్ల్ మార్క్స్ 1818 మే 5న జర్మనీలోని ట్రయర్ పట్టణంలో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారని,మార్క్స్ జర్మన్ శాస్త్రవేత్త, తత్త్వవేత్త, ఆర్థికవేత్త, సామాజికవేత్త, పాత్రికేయుడు, సోషలిస్టు విప్లవకారుడని గుర్తు చేశారు. ప్రస్తుత జర్మనీలోని ట్రయర్ పట్టణంలో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన మార్క్స్, రాజకీయ ఆర్థికశాస్త్రం, హెగెలియన్ తత్త్వశాస్త్రం చదువుకున్నారు. యుక్తవయస్సులో మార్క్స్ ఏ దేశపు పౌరసత్వం లేని స్థితిలో లండన్లో జీవితం గడిపాడని, లండన్లోనే మరో జర్మన్ ఆలోచనాపరుడైన ఫ్రెడెరిక్ ఏంగెల్స్ తో కలిసి తన చింతన అభివృద్ధి చేసుకుంటూ పలు పుస్తకాలు ప్రచురించాడన్నారు. 1848 నాటి కరపత్రమైన కమ్యూనిస్ట్ మేనిఫెస్టో వాటన్నిటిలోకీ సుప్రసిద్ధమైనదని తదుపరి కాలపు మేధో, ఆర్థిక, రాజకీయ చరిత్రను అతని రచన ప్రభావితం చేసిందని ఆ ప్రభావంతోనే కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక మరియు పెట్టుబడి గ్రంథాన్ని రచించాడని తెలిపారు. ఇవే కాక మార్క్స్ ఆకాలంలో ఇంకా అనేక రచనలను చేశాడని గుర్తు చేశారు అనేక వ్యాధులతో బాధ పడ్డ మార్క్స్ రాజకీయ, రచనా వ్యాసంగానికి ఆటంకంగా పరిణమించాయని దాంతో మార్క్స్ తాను రచించదలచుకున్న వాటిలో కొన్నింటిని రచించలేక పోయి1883 మార్చి 14న తన 64వ ఏట ఇంగ్లాండ్ లోని యునైటెడ్ కింగ్డమ్ లో మరణించారని వారు ఆశించిన సమసమాజ స్థాపన కోసం ప్రజా హక్కుల సాధన కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎ వి రమణ మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీవీ రమణ పట్టణ అధ్యక్షులు కార్యదర్శులు చెన్నయ్య రాంబాబు శివ పాల్గొన్నారు.

## షోలింగర్ అన్నదాన సమాజం కోశాధికారిగా వేంపల్లెకు చెందిన తోటంశెట్టి చంద్రశేఖర్



**వేంపల్లి మే 05:** తమిళనాడులోని షోలింఘర్ పరిధిలోని కొండపాళెంలో ఆర్యవైశ్యులు నిర్వహిస్తున్న అఖిల భారత ఘటికాచలక్షేత్ర ఆర్యవైశ్య నిత్యానదాన సమాజం నూతన అధ్యక్ష, కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా జరిగిందని అన్నదాన సమాజం గౌరవ సలహా సభ్యులు (ప్రొద్దుటూరుకు చెందిన సేవారత్న )జొన్నలగడ్డ రామచంద్రప్రకాష్ తెలిపారు. 2025-2028 నిర్ణీత కాలం సంవత్సరానికి నూతన అధ్యక్షుడిగా ప్రొద్దుటూరుకు చెందిన కామిశెట్టి కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శిగా ప్రొద్దుటూరుకు చెందిన పసుపుల సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా వేంపల్లెకు చెందిన (ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు)తోటంశెట్టి చంద్రశేఖర్ ప్రమాణస్వీకారం చేశారు.ఇందులో భాగంగా వేంపల్లెకు చెందిన ఆర్యవైశ్యులు గౌరవ జీవిత సలహా సభ్యులుగా వడ్లకుంట వీరయ్య,కార్యదర్శులుగా కాకుమాని సత్యనరసింహులు, తోటంశెట్టి నవీన్ కుమార్,సహాయ కార్యదర్శిగా తోటంశెట్టి పెద్దపుల్లయ్య,కార్యవర్గ సభ్యులుగా మేడా ప్రసాద్, కర్నాటి నాగేంద్ర బాబు,రాయవరం రవీంద్ర బాబు,బైరిశెట్టి బాలగంగాధర్, పుల్లగూర అరవింద్,శ్రీకాకుళ మధుసూధన్ గుప్తా ప్రమాణస్వీకారం చేశారు.అలాగే ఉపాధ్యక్షులు,ఉప కోశాధికారి, కార్యదర్శులు,సహాయ కార్యదర్శులు,గౌరవ సలహా సభ్యులు,కార్యవర్గ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు జిల్లాలకు మరియు తమిళనాడుకు చెందిన పలువురు ప్రమాణస్వీకారం చేశారన్నారు.కార్యవర్గ సభ్యులుగా తమ పదవీ కాలంలో అన్నదాన సమాజాభివృద్ధికి శక్తివంచనా లేకుండా కృషి చేస్తానని,ఎటువంటి బంధుప్రీతి లేకుండా,అవినీతికి ప్రయత్నించనని మనసా వాచ కర్మనా కొండపాళెం క్షేత్ర దేవతామూర్తులైన శ్రీ అమృత వల్లీ సమేత శ్రీ యోగా నరసింహస్వామి, శ్రీ యోగాంజనేయ స్వామి మరియు ఆర్యవైశ్య కుల దేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి సాక్షిగా ప్రమాణం చేశారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన,వాసవి మాత ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం ఆర్యవైశ్య నిత్యాన్నదాన సమాజం వ్యవస్థాపకులు కీ.శే.మేడా నారాయణ శ్రేష్ఠి ని స్మరించుకున్నారు.ఈయన వేముల గ్రామానికి చెందిన వారని తెలిపారు.వారు మాట్లాడుతూ... ఘటికాచాల క్షేత్రంలోని శ్రీ అమృత వల్లీ సమేత శ్రీ యోగా నరసింహస్వామి వారి దర్శనార్థం ఇతర రాష్ట్రాల నలుమూలల నుండి వచ్చే భక్తుల కోసం తన సొంత నిధులతో అక్కడ ఒక భవన్నాని బాడుగకు తీసుకొని భక్తులకు అన్నదానం చేసేవారని తెలిపారు. సేవ చేసే భక్తులకు వసతి కూడా కల్పించేవారని తెలిపారు.ఆయన ఆశయం కోసం కాలక్రమేనా విరాళాలు సేకరించి సొంత అన్నదాన సమాజం భవనాన్ని నిర్మించి నిత్యాన్నదాన కార్యక్రమం మరియు వసతి గదులు ప్రారంభించారన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఇంత మహోన్నతమైన అన్నదాన సత్రం పాలకవర్గంలో కార్యవర్గ సభ్యులుగా సేవ చేయడం ఎంతో అదృష్టకరమని భావించామన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రూ. 20 లక్షల విలువ చేయు 23.4 తులాల బంగారు రికవరీ



**పొద్దుటూరు మే 05:-** నరాల బలి రెడ్డి కాలనీ లో దొంగతనానికి పాల్పడిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన నలుగురు అంతర్ రాష్ట్ర దొంగల అరెస్ట్ చేశామని డిఎస్పీ పూతి భావన తెలిపారు. సోమవారం స్థానిక డి.ఎస్.పి కార్యాలయంలో ఆమె విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్ ఉత్తర్వుల పై ప్రొద్దుటూర్ డి.ఎస్.పి పి. భావన పర్యవేక్షణలో ప్రొద్దుటూర్ 3 టౌన్ సీఐ గోవిందరెడ్డి, ఎస్సైలు ధనుంజయుడు,అరుణ్ రెడ్డి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మూడు బృందాలతో కృషి ఫలితంగా నరాల బాలిరెడ్డి కాలనీలో దొంగతనమును ఛేదించి వైభవ నగర్, బెల్గాం సిటీ జిల్లా, కర్నాటక రాష్ట్రమునకు చెందిన 1)ఖాజా రఫీక్ సయ్యద్ ఏ అస్లాం, వయస్సు 35 సంవత్సరములు,2)మెహబూబ్ ఇబ్రహీం ముల్లా, వయస్సు 20 సంవత్సరములు, 3)అర్మాన్ ఇర్ఫాన్ షేక్, వయస్సు 19 సంవత్సరములు,4)నక్కనదొడ్డి కొట్టాలు, గుంతకల్ టౌన్ అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు చెందిన సయ్యద్ అక్బర్ ఏ ఎస్. అక్బర్, వయస్సు 39 సంవత్సరములు జమ్మలమడుగు రోడ్డు, తిమ్మయ్య కాలనీ లోని జమ్ములమ్మ గుడి వద్ద అనుమాస్పదముగా వుండిన నలుగురు దొంగలను గుర్తించి అరెస్ట్ చేసి, మధ్యవర్తుల సమక్షములో విచారించి వారి వద్ద నుండి 23.4 తులాల బంగారు ఆభరణములు రికవరీ చేశామన్నారు.కర్ణాటక బెల్గాం నగరం వైభవ్ నగర్ కు చెందిన ఖాజా రఫీక్ సయ్యద్, అక్బర్ లు బాల్య స్నేహితులు, తమ చిన్నతనం నుండి సుమారు 16 సం ల వయసు నుండే రాత్రి పూట కన్నపు నేరములకు పాల్పడుతూ, కర్ణాటకకు చెందిన మరొక వ్యక్తీ తో కలిసి తమ ప్రాంతానికే చెందిన అర్మాణ్ ఇచ్ఫాన్ షేక్, మెహబూబ్ అను వారిని తమ సహచరులు గా నియమించు కొన్నరన్నారు. కర్ణాటక రాష్ట్రములో పలు నేరాలకు పాల్పడి యున్నారన్నారు.ప్రస్తుతం ఈ క్రింద తెలిపిన నలుగురు అరెస్ట్ కాగా దొంగతనములో కీలకముగా వున్న మరొక వ్యక్తి ఆచూకీ తేలవలసి ఉందన్నారు. ఇలాంటి దొంగతనములు పునరావృత్తం కాకుండా పటిష్టమైన నిఘా ఉంచామన్నారు.ప్రొద్దుటూర్ పట్టణములో జరిగిన మిగతా చోరీలను కూడా త్వరలో ఛేదిస్తామన్నారు.ప్రత్యేక ప్రతిభ కనపర్చిన ప్రొద్దుటూర్ 3 టౌన్ సి.ఐ ఏ.గోవింద రెడ్డి, ప్రొద్దుటూరు 2 టౌన్ SI J. ధనుంజేయుడు, ప్రొద్దుటూర్ రూరల్ ఎస్ఐ బి. అరుణ్ రెడ్డి మరియు సిబ్బంది ఏఎస్ఐసుబ్బన్న, హెడ్ కానిస్టేబుల్ భద్రా రెడ్డి, కానిస్టేబుళ్ళు దస్తగిరి, సుబ్రమణ్యం, రమణా రెడ్డి, చాంద్ బాషా, ధనంజినేయ, ధినకర్ హోమ్ గార్డ్ జి. జనార్దన్ రెడ్డిలను ప్రతేకంగా అభినందిస్తూ, రివార్డులకొరకు పై అధికారులకు సిఫార్సు చేశామన్నారు. ఎల్ హెచ్ ఎం ఎస్ సౌకర్యం వినియోగించుకొని దొంగతనాల నివారణలో పోలీసుల కు సహకరించలని కోరారు.

## లోక కళ్యాణార్థం గంగా గౌరీ సమేత అగస్త్యేశ్వర స్వామి కళ్యాణం



**ప్రొద్దుటూరు మే 05:-** స్థానిక అగస్త్యేశ్వర ఆలయంలో నవాహ్నిక దీక్షతో అనగా తొమ్మిది రోజుల దీక్షతో జరుగుతున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు సోమవారం స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు, గవ్యాంతర పూజలు, మండప పూజలు, దీక్షా హోమాలు, దేవాలయ బలిహరణ, సాయంత్రం మండప పూజలు, దేవాలయ బలిహరణ, వార్షిక కళ్యాణ మహోత్సవం, ఉత్సవ మూర్తులు ఆలయ మిరవని కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి వారిని అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. కే.రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామి రెడ్డి, పాలక మండలి సభ్యులు, అర్చక స్వాములు పాల్గొన్నారు.

# సమగ్ర పంటల బీమాపై ఆలోచన చేయండి !



అకాల వర్షాలు మరోమారు తెలుగు రాష్ట్రాల రైతులను దెబ్బతీసాయి. పంటచేతికొచ్చే సమయంలో పంటలు దెబ్బతినడంతో పంటలు నేలకొరిగాయి. రైతులు పెట్టిన పెట్టుబడులు రాక..అప్పుల్లో కూరుకు పోతున్నారు. ఏలా ఇది జరుగుతున్న తంతే. వరి, బొప్పాయి, మామిడి, మక్కజొన్న తదితర పంటలు ఇలా దెబ్బతింటున్నాయి. అన్నదాతల పంటలసాగు జూదంలా మారింది. పంటలు దండిగా పండితే మద్దతు ధరలు ఇవ్వరు. పంటలు చేతికొస్తాయనుకుంటే వడగళ్లకు నేలరాలుతున్నాయి. ఈ పరిస్థితుల్లో నష్ట పరిహారం కూడా ప్రహసనంగా మారింది. అధికారులు రావాలి..అంచనాలు వేయాలి...తరవాత అరకొ సాయం అందుతుంది. కొందరికి అదికూడా అందదు. ఇంతటి దౌర్భాగ్యంలో రైతులు ఉన్నా..ఊరడించే పాలకులు సకాలంలో సాయం చేసే చర్యలు తీసుకోరు. నిజానికి సమగ్ర పంటలబీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలి. ప్రీమియం ప్రభుత్వాలే కట్టుకుంటే..రైతులకు పంటనష్టపోయినప్పుడు నూటికనూరు శాతం నష్ట పరిహారం వచ్చేలా చేయాలి. అప్పుడు అన్నదాత నిశ్చితంగా పంటలు సాగుచేస్తారు. సమగ్ర పంటల బీమాతో రైతులను ఆదుకునేలా ప్రణాళికలను అత్యవసరంగా సిద్ధం చేయాల్సి ఉంది. మనిషికి, పశువులకు, వాహనాలకు, ఇళ్లకు బీమా చేస్తున్న పద్ధతిలోనే పంటల బీమాకు కూడా ప్రణాళిక చేయాల్సి ఉంది. ఇకపోతే ఏటా పంటల బీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించి.. వారంతా ప్రీమియం చెల్లించేలా ప్రోత్సహిం చడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వారికి పరిహారం అందడం లేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. రైతులను చైతన్యం చేయించి వారితో నామమాత్రంగా బీమా సొమ్ము చెల్లించేలా చేయించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని రావడం, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించడం వల్ల ఒక్కో రైతు కనీసం వందమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించవచ్చు. దీంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరగడంతో పాటు, ఎగుమతులకు అవకాశాలు పెరుగతాయి. విదేశీ మారక నిల్వలను సాధించవచ్చు. ఈ సూత్రాన్ని గతంలో ఉన్న ఏ ప్రభుత్వం పాటించడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా పాటించడం లేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన మోడీ వారి పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. కేవలం విదేశీ పెట్టుబడులే సర్వస్వం అన్న విధంగా నేతలంతా ఆయా దేశాల ముందు మోకరిల్లుతున్నాయి. కానీ ఏనాడు రైతులకు ఒక్క పైసా విదిల్చడం లేదు. గిట్టుబాటు ధరలు, పంటలకు బీమా తదితర అంశాలను పట్టించుకోవడం లేదు. రైతులు ఆందోళన చేసినా ప్రభుత్వం కదలడం లేదు. పంటల బీమా విధిగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటే రైతులను ఆదుకున్న వారు అవుతారు. ఇందుకు జాతీయ స్థాయిలో సమగ్ర బీమా పథకం అమలు చేయాలి. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన సందర్భాల్లో బీమా వర్తించేలా చూడాలి. పంటనష్ట పోయిన రైతులు ప్రభుత్వం చుట్టూ కాళ్లరిగేలా లేదా..బిచ్చమెత్తుకునే ఉండే పరిస్థితులు పోవాలి. బీమా సొమ్ము దర్జాగా రాబట్టుకునేలా చట్టాలు రావాలి. అప్పుడే అన్నదాత కంటినిండా నిద్రపోగలడు. ప్రధానంగా బీమా పథకాల వల్ల కలిగే లబ్దిపై వారికి సమాచారం ఉండడం లేదు. అకాల వర్షాలు, వడగళ్లు, తుఫాన్లు సంభవిస్తే జరిగే నష్టాలను పొందేలా సమగ్ర బీమా పథకం రూపొందించాల్సిన బాధ్యత కేంద్రానిది. కానీ ఇలా చేయలేకపోతున్నారు. అలాగే ఏ పంటకు ఎంత చెల్లించాలన్న సమాచారం కూడా రైతులకు చేరడం లేదు. అలాగే పథకాల అమలుపై రైతుల్లో చైతన్యం కానరావడం లేదు. వడగళ్లు, విలయం సంభవించి నప్పుడు ప్రభుత్వాలపై ఆధారపడి పరిహారం అందక లబోదిబోమంటున్నారు. దీనిని తప్పించేందుకు ఫసల్ బీమా వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. రైతులను చైతన్యం చేయకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో బీమాకు నోచుకోవడం లేదని తెలుస్తోంది. గతంలో కనీసం ఇందులో పది శాతం మంది కూడ బీమా ప్రయోజనాలు పొందలేకపోయారు. వేల మంది రైతులు బీమా ప్రీమియం చెల్లించలేదని సమాచారం. క్షేత్రస్థాయిలో అధికారులు తగిన రీతిలో రైతులకు బీమా సమాచారాన్ని చేరవేయక పోవడంతోనే బీమాకు దూరమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకంలో ఖరీఫ్, యాసంగి పంటల బీమా ప్రీమియం ధరలు ఎప్పుడు ఎలా చెల్లించాలో గ్రామాల వారిగా వ్యవసాయాధికారులు దండోరా వేసి రైతుల దృష్టికి తీసుకుని రావాలి. బీమా పథకంలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలతో పాటు మామిడి తోటలను చేర్చారు. అతివృష్టి, అనావృష్టి, వడగండ్లు, ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతింటే రైతులను ఆదుకోవడంలో బీమా పథకం ప్రధానపాత్ర పోషిస్తోంది. పత్తికి వాతావరణ ఆధారిత బీమా, సోయాబీన్‌కు గ్రామం యూనిట్, జొన్న, కంది, పెసర, మినుము తదితర పంటలకు మండలం యూనిట్‌గా పంట బీమా అమలు చేయాల్సి ఉంది. దీనికితోడు టమాట, మామిడి పంటలకు కూడా వాతావరణ బీమాను ప్రకటించడం వల్ల రైతులకు ఊరట కలగనుంది. పంటల వారీగా ప్రీమియం ధరలు, చెల్లించాల్సిన గడువు తేదీల వివరాలతో కూడిన మార్గదర్శ కాలను ప్రభుత్వం విడుదల చేయడంతో పాటు రైతులకు తెలియచేయాలి. ఎన్ని హెక్టార్లలో ఏ విధమైన పంటలను రైతులు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేయాలి. ఏ పంట సాగు విస్తీర్ణం ఎలా ఉంటుందన్నది సీజన్‌కు ముందే కానుంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకం కింద వరి, మొక్క జొన్న, వేరుశనగ, శనగ పంటలకు వాతావరణ ఆధారిత బీమా పథకంలో భాగంగా మామిడి పంటలకు బీమా వర్తిస్తుంది. పంటరుణం తీసుకునే రైతులు, రుణం అవసరం లేని రైతులు కూడా బీమా పథకాలను వినియోగించుకోవచ్చు. అయితే పంట రుణాలను పొందాలనుకున్న రైతులకు సంబంధించి రుణం అందజేసే సమయంలోనే ప్రీమియాన్ని తీసుకుని మిగతా మొత్తాన్ని సదరు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. పంట నష్టం జరిగితే పరిహారం రావాలంటే నిర్ణీత గడువులో బీమా చెల్లించాలి. ఈ విషయంలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి ప్రతి రైతు ప్రీమియం చెల్లించేలా కృషి చేయాలి. ప్రధానమంత్రి పంటల బీమా పథకానికి సంబంధించి ఎలాంటి సందేహాలున్నా ఏఈవోలు, ఏవోలను సంప్రదించేలా క్షేత్రస్థాయిలో రైతులకు తెలియచేయాలి. పంట రుణాలు తీసుకోని రైతులు నేరుగా ప్రీమియం చెల్లించుకునే వెసులుబాటు ఉంది. మీ సేవా కేంద్రాలు, బ్యాంకులు తదితర వాటి ద్వారా చెల్లించవచ్చు. ఇవన్నీ గ్రామస్థాయిలో ప్రచారం జరగాలి. అప్పుడే పంటలకు తగిన భరోసా దక్కుతుంది. మిర్చి,పత్తి,శనగ తదితర రైతులు నష్టం సంభవించి నప్పుడు ఏ విధంగా పరిహారం పొందవచ్చో గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు చేయాలి. విదేశీ పారిశ్రామిక వేత్తలను కాళ్లావేళ్లాపడుతూ వారి ప్రాపకం కోసం పాకులాడే రోజులు పోయేలా రైతులు స్వయం సమృద్ధి సాధించాలి. అప్పుడే దేశంలో రైతులకు భరోసా దక్కుతుంది. దీనిని అత్యవసర విషయంగా గుర్తించి రాష్ట్రాలు కూడా ప్రణాళికలు సిద్ధం చేసి కేంద్రంతో చర్చిస్తే మంచిది.

## ఎండల తీవ్రతతో తగ్గిన కూరగాయల సాగు

**• కూరగాయల ధరల్లో పెరుగుదల**

**హైదరాబాద్,మే5:** మార్కెట్లలో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. దీనికితోడు దిగుబడులు కూడా తగ్గాయి. పంటల దిగుబడి తగ్గడంతో మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి.. అకాల వర్షాల వల్ల కూరగాయల దిగుబడి తగ్గింది. రూ.100కు రెండు, మూడు కూరగాయలు కూడా రావడం లేదు. వ్యాపారులను అడిగితే పంట తగ్గిపోయిందని చెబుతున్నారు. కూరగాయల ధరల మంట చూసి నగరవాసులు ఉసూరుమనాల్సి వస్తోంది.. ఎండల తీవ్రత కూరగాయల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపింది. కూరగాయలు పండించే రైతులకు నీరందక వందలాది ఎకరాల్లో పంట ఎండిపోయి దిగుబడి తగ్గిపోయింది. ఫలితంగా కూరగాయల ధరలు పెరిగిపోయాయి. ఎండాకాలంలో పంటల విస్తీర్ణం పరిమితమైంది. దిగుబడి కూడా సగానికి తగ్గి ఉత్పత్తి పడిపోయింది. అకాల వర్షాలతో వేసిన పంటలు దెబ్బతిన్నాయి. దీంతో నగరానికి రావాల్సిన కూరగాయల దిగుబడి కూడా గణనీయంగా తగ్గిందని అంటున్నారు. భూగర్భ జలాలు వేగంగా అడుగంటి పోవడంతో బోర్లు ఉన్నా పనిచేయడం లేదు. గాలులకు వచ్చిన పూత కూడా రాలిపోవడంతో కాయలుకాయడం లేదని అంటున్నారు. బీర కిలో రూ.80కి పెరిగిపోయింది. అది రిటేల్ మార్కెట్లో వంద వరకు అమ్ముతున్నారు. అంటే రెట్టింపుయింది. బెండ కిలో రూ.రూ.60కి పెరిగింది. అది రిటేల్‌లో 20కి పావు కిలో అమ్ముతున్నారు. అన్ని కూరగాయల ధరలుదాదాపు రెండు రెట్లు పెరిగింది. అన్ని కూరగాయల ధరలు దాదాపు ఇదే తీరులో పెరిగాయి. ఇప్పుడిప్పుడే కాపు మొదలైందనుకున్న దశలో అకాల వర్షాలకు ఉన్న పంట కాస్తా చేతికందకుండా పోతోంది. పెట్టుబడి కూడా చేతికి వస్తుందన్న నమ్మకం లేదని కూరగాయల రైతులు వాపోతున్నారు. దిగుబడి ఇంకా పడిపోయి మార్కెట్‌కు కూరగాయలు రావడం కష్టమయ్యే పరిస్థితులు నెలకొని ఉన్నాయని నగర మార్కెట్లకు సరఫరా చేస్తున్న వ్యాపారులు అంటున్నారు.



## కౌలు రైతుల వరం అన్నదాత సుఖీభవ పథకం

**- విధివిధానాలతో పాటు..అర్హుల గుర్తింపు ప్రక్రియ - ఈనెలలోనే ప్రారంభించేలా ప్రభుత్వం కసరత్తు**




అమరావతి,మే5(ఆర్ఎన్ఎ): అన్నదాత సుఖీభవ పథకం అమలుకు ఎపి లోని కూటమి ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. కౌలు రైతులను ఆదుకునేందుకు ఇప్పటికే ఈ పథకం ప్రకటించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు దీనిని అమలు చేయబోతున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది.. ఇప్పటికే పలు హామీలను అమలు చేస్తుండగా.. మే నెలలో మరో రెండు పథకాలను నెరవేర్చేందుకు సిద్ధమైంది. వీటిలో ముఖ్యమైనది అన్నదాత సుఖీభవ పథకం. దీనికింద ప్రభుత్వం ఒక్కో రైతుకు రూ.20 వేలు చొప్పున సాయం అందజేయనుంది. ఈ పథకాన్ని సొంత భూమి లేని కౌలు రైతులకు కూడా అందించాలని నిర్ణయించింది. ప్రభుత్వం అందించే రూ.20 వేలను.. మూడు విడతల్లో ఇస్తారు. ఈ రూ. 20 వేలల్లో పిఎం కిసాన్ పథకం కింద వచ్చే పథకం కింద ఇచ్చే రూ.6 వేలు కూడా కలుపుతారు. అటవీ భూములపై హక్కులు ఉన్నవారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకానికి సంబంధించి వ్యవసాయశాఖ అధికారులు రైతుల వివరాలను పరిశీలించి, అర్హుల జాబితాను తయారు చేస్తారు. ఈ నెల 20వ తేదీలోగా ఈ జాబితాను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం సూచించింది. పూర్తి వివరాలు సేకరించిన తరవాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభించేందుకు సిద్దగా ఉన్నారు. ఈ పథకం అమలుకు సంబంధించి వ్యవసాయశాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. కాగా ఇప్పటికే మరణించిన లబ్ధిదారుల పేర్లను తొలగించడం, భూ రికార్డులకు అనుగుణంగా లబ్ధిదారుల నమోదు, రైతుల ఐడీ నంబర్లు, పెండింగ్‌లో ఉన్న ఆధార్, ఈకేవైసీ వివరాల సవరణ వంటి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. అటవీ హక్కుల చట్టం కింద హక్కులు పొందిన గిరిజనులకు, అలాగే ప్రత్యేకంగా గుర్తించబడిన అత్యంత వెనుకబడిన గిరిజన వర్గాలకు చెందిన అర్హుల ఎంపిక కోసం గిరిజన శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించింది. ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వ్యక్తులకు ఈ పథకం వర్తించదు. ప్రస్తుత, మాజీ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, శాసనసభ్యులు, మంత్రులు, శాసనమండలి సభ్యులు, మేయర్లు, జడ్పీ చైర్‌పర్సన్లు వంటి రాజ్యాంగ బద్ధ పదవులను నిర్వహిస్తున్నవారు, నిర్వహించినవారు అర్హులు కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మంత్రిత్వ శాఖలు, శాఖల కార్యాలయాల్లో, ప్రభుత్వ రంగ సంస్థలలో, స్థానిక సంస్థలలో శాశ్వత ఉద్యోగంగా పని చేస్తున్నవారు కూడా ఈ పథకం కింద సాయం పొందడానికి అనర్హులు. అలాగే నెలకు రూ.10 వేలు లేదా అంతకన్నా ఎక్కువ పెన్షన్ తీసుకునే వారికి కూడా పథకం వర్తించదు. అయితే, మల్టీటాస్కింగ్ స్టాఫ్, క్లాస్-4, గ్రూప్-డి ఉద్యోగులకు మాత్రం మినహాయింపు ఉంది. వైద్యులు, ఇంజినీర్లు, న్యాయవాదులు, ఛార్టెడ్ అకౌంటెంట్లు-, ఆర్కిటెక్టులు, అలాగే ఇతర నమోదిత వృత్తి నిపుణులకూ ఈ పథకం వర్తించదని నిబంధనలు చెబుతున్నాయి. ప్రధానంగా కౌలు రైతులకు మేలు చేసేలా దీనిని రూపొందించారు.

## మంచివారితోనే స్నేహం మంచిది ! (ఆధ్యాత్మిక చింతన )



తిరుమల,మే5(ఆర్ఎన్ఎ): మంచి వ్యక్తులతో స్నేహం... ఎప్పుడూ సత్యమే పలికేలా చేస్తుంది. బుద్ధి మాంద్యాన్ని తొలగిస్తుంది. జ్ఞానాన్ని పెంచుతుంది. సమాజంలో గౌరవాన్ని కలిగిస్తుంది. కల్మషాలను పోగొడుతుంది. మనసును నిర్మలంగా ఉంచుతుంది. పేరు ప్రతిష్టలు పెరిగేలా చేస్తుంది. మనోవికాసాన్ని కలిగిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే... సజ్జనులైన వారి సాంగత్యం సకలార్థ సాధనం అని పెద్దలు చెబుతారు. అలా ప్రతి ఒక్కరిని ప్రేమించగలగాలి. ప్రేమ అంటే ఇరువురు స్త్రీ పురుషుల మధ్య ఉండేదేనా, ఉద్భవించేదేనా? కాదు. ప్రేమకు పరిమితి లేదు. హద్దుల్లేవు. గోడలు, పై కప్పు, తలుపులు, తాళాలు... ఏమీ లేవు. స్వేచ్ఛగా, ఎప్పటికీ రెక్కలు తెగని పక్షిలా దిగంతాలకు, అనంతాలకు ఎగిరిపోయే ఒక అమృత కెరటం. అయితే అది అపురూపమైనదే గానీ ఎవరికీ అందుబాటులోకి రానిది మాత్రం కాదు. దాన్ని అందరూ అనుభవించవచ్చు. అనుభూతించవచ్చు. అదే దాని ప్రత్యేకత. నిజానికి ఈ లోకం ఇంత సజావుగా నడుస్తోందంటే దానికి కారణం, మూలం... ప్రేమే. ప్రేమ... భగవంతుడి ప్రతిరూపమే. ఆయన కల్యాణ గుణమేఇంత అద్భుతమైన ప్రేమను నిత్యజీవితంలో అనుభవిస్తున్న లోకం ఎంతో ఆనందంలో ఓలలాడాలి కదా... మరి ఈ దుఃఖం ఏమిటి, ఈ విషాదం ఏమిటి? మనుషుల్లోని స్వార్థం, మూర్ఖత్వం, దురాశ... ఈ దుర్గుణాలవల్ల వంచనకు గురవుతున్నామన్న సత్యం అమాయకులమైన మనకర్థం కాదు. అర్థమయ్యేసరికి మన జీవితమే ముగిసిపోతుంది.

## ప్రతి మ్యాచ్ గెలిస్తేనే సన్ రైజర్స్‌కు
# ప్లే ఆఫ్ అశలు సజీవం



సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగే 2025 సీజన్‌లో మ్యాచ్ 55లో ఢిల్లీ క్యాపిటల్స్ తో తలపడేందుకు రెడీగా ఉంది. సన్‌రైజర్స్ 10 మ్యాచ్‌లలో కేవలం మూడు మాత్రమే గెలవడతో ప్లే ఆఫ్‌నకు అర్హత సాధించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. అయితే ఇకనుంచి ప్రతి మ్యాచ్ లోనూ విజయం సాధిస్తే నాలుగో స్థానం దొరుకుతుందా అని ఫాన్స్ ఆశగా చూస్తున్నారు. ఒక్క మ్యాచ్ ఓడినా, సన్‌రైజర్స్ ఇంటి బాట పట్టాల్సిందే.అహ్మదాబాద్‌లో జరిగిన అధిక స్కోర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో 38 పరుగుల తేడాతో సన్ రైజర్స్ ఓటమి పాలైంది. పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని జట్టు ఈ సీజన్‌లో తీవ్ర నిరాశ పరిచారు. టాప్ ఆర్డర్ నిలకడలేమి.. మిడిలార్డర్ లో క్లాసెన్, అప్పుడప్పుడు అనికేత్ వర్మ మాత్రమే పరవాలేదనిపిస్తున్నారు. ప్లే ఆఫ్ ఆశలు సన్నగిల్లగా.. ఈ మ్యాచ్ లో కచ్చితంగా నెగ్గాలి. లేకపోతే ఇతర జట్ల ప్లే ఆఫ్ ఆశలు దెబ్బతీయడం తప్పా ఏం ఉండదు. సీజన్ సెకండాఫ్ లో డీసీ ఇబ్బందులు పడుతోంది. చివరి ఆరు మ్యాచ్‌లలో నాలుగు ఓడిపోయింది. టోర్నమెంట్ లో నెక్స్ట్ స్టేజీకి వెళ్లాలంటే ఈ మ్యాచ్ లు కీలకం. ప్లేఆఫ్ పోటీ తీవ్రతరం అవుతున్నందున, అక్షర్ పటేల్ జట్టు మళ్లీ గాడిన పడాలని చూస్తోంది. ఈ రెండు జట్లు ఈ సీజన్ ప్రారంభంలో మ్యాచ్ లో క్యాపిటల్స్ 7 వికెట్ల తేడాతో గెలుపొ సాధించింది.

# కొనసాగుతున్న పంత్ వైఫల్యాల బాట

లక్నో సూపర్ జెయింట్స్ పరాజయాల పరంపరం కొనసాగుతోంది. వరుసగా మూడు మ్యాచ్ ల్లో ఓడిపోయి, పరాజయాల హ్యాట్రిక్ నమోదు చేసింది. ఆదివారం డబుల్ హెడర్ లో భాగంగా పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 37 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. అయితే ఈ మ్యాచ్ లో జట్టు కెప్టెన్ రిషభ్ పంత్ అంచనాలకు తగినట్లుగా రాణించలేకపోయాడు. 237 పరుగుల టార్గెట్ ఛేదించేందుకు బరిలోకి దిగిన లక్నోకు శుభారంభం దక్కలేదు. 71 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. ముఖ్యంగా భారీ ఛేదనలో లక్నోను ఆదుకోవడంలో పంత్ విఫలమయ్యాడు. కేవలం 17 పరుగులు మాత్రమే చేసి విఫలమయ్యాడు. అతను ఔటైన విధానంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధ్యతారాహిత్యంగా ఆడి, వికెట్ పారేసుకున్నాడు. ఈ సందర్భంగా జట్టు ఓనర్ సంజీవ్ గోయెంకా హావభావాలపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. దీనిపై తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో హోరెత్తిస్తున్నారు. గతేడాది ఢిల్లీ క్యాపిటల్స్ కు నాయకత్వం వహించిన పంత్.. ఈ ఏడాది నుంచి లక్నోకు సారథ్యం వహిస్తున్నాడు.



రూ.27 కోట్ల భారీ ధరకు అతడిని కొనుగోలు చేసిన లక్నో యాజమాన్యం.. పంత్ ఆటతీరుపై నిరాశ జనకంగా ఉంది. ఈ సీజన్ లో 11 మ్యాచ్ లాడిన పంత్.. 10 ఇన్నింగ్స్ ల్లో బరిలోకి దిగాడు. ఇందులో కేవలం 128 పరుగులు చేసి నిరాశ పర్చాడు. చెన్నై సూపర్ కింగ్స్ పై మాత్రం 63 పరుగులతో రాణించాడు. ఈ సీజన్ లో కేవలం 12 సగటు, వందలోపు స్ట్రైక్ రేట్ తో నిరాశపర్చాడు. కీలకమైన పంజాబ్ తో మ్యాచ్ లోనూ విఫలమయ్యాడు. ధర్మశాలలో పంజాబ్ తో జరిగిన మ్యాచ్ లో లక్నో అన్ని రంగాల్లో విఫలమైంది. ఫస్ట్ బౌలర్లు తేలిపోవడంతో 236 పరుగులను లక్నో సమర్పించుకుంది. సరైన లైన్ అండ్ లెంగ్త్ లేకపోవడంతోపాటు గాడి తప్పిన బౌలింగ్ ను పంజాబ్ బ్యాటర్లు పండుగ చేసుకున్నారు. ఇక బ్యాటింగ్ లో టాపార్డర్ ఘోరంగా విఫలమవడం జట్టు అవకాశాలను దెబ్బ తీసింది. పంత్ కూడా నిర్లక్ష్యంగా ఆడటంతో జట్టుకు ఓటమి తప్పలేదు. ఇక పేలవమైన ఫీల్డింగ్ తో పలు క్యాచ్ లను జారవిడవడం కూడా లక్నోకు శాపంగా మారింది. ఇక ఈ సీజన్ లో మిగిలిన మూడు మ్యాచ్ ల్లోనూ గెలిస్తే తప్ప, లక్నో ప్లే ఆఫ్స్ కు చేరుకునే అవకాశం లేదు. తన చివరి మూడు మ్యాచ్ లను ఆర్సీబీ, జీటీ, సన్ రైజర్స్ హైదరాబాద్ లతో లక్నో ఆడనుంది. ప్రస్తుతం 10 పాయింట్లతో లక్నో సూపర్ జెయింట్స్ ఏడో స్థానంలో ఉంది.

# రియాన్ పరాగ్ 6 బంతుల్లో 6 సిక్సర్లు



ఐపీఎల్ 2025లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో బ్యాటర్లు సిక్స్‌ల వర్షం కురిపించారు. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ వరుసగా 6 బంతులను సిక్సర్లుగా మలిచాడు. రియాన్ పరాగ్ బ్యాటింగ్ చూసిన వారికి తొలి టీ20 వరల్డ్ కప్‌లో యువరాజ్ సింగ్ సిక్సర్లను గుర్తుకుతెచ్చాడు. అయితే రియాన్ పరాగ్ వరుసగా 6 బంతులను సిక్స్‌లు బాదినప్పటికీ యువరాజ్ సింగ్ రికార్డును బద్దలు కొట్టలేకపోయాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రియాన్ పరాగ్ వరుసగా 6 బంతులను సిక్స్ బాదినప్పటికీ, ఓవర్లో ఆరు సిక్స్‌లు బాదిన వారి జాబితాలో యువరాజ్ సింగ్ సరసన చేరలేకపోయాడు. ఎందుకంటే పరాగ్ ఒకే ఓవర్‌లో వరుసగా ఆ ఆరు సిక్స్‌లు కొట్టలేదు. ఇన్నింగ్స్ 13వ ఓవర్‌లో కేకేఆర్ బౌలర్ మొయిన్ అలీ ఓవర్‌లో రెండవ బంతికి స్ట్రైక్‌కు వచ్చిన రియాన్ పరాగ్ వరుసగా 5 సిక్స్‌లు బాదాడు. ఆ ఓవర్ ముగిసింది. మరుసటి ఓవర్ మొదటి బంతిని షిమ్రాన్ హెట్మేయర్ ఆడాడు, ఆ బంతికి సింగిల్ తీసి పరాగ్ కు స్ట్రైకింగ్ ఇచ్చాడు. అనంతరం 14వ ఓవర్ మొదటి బంతికి హెట్మేయర్ సింగిల్ తీసుకున్నాడు. ఆ తర్వాత రెండవ బంతికి రియాన్ పరాగ్ సిక్స్ బాదాడు. ఈ తీరుగా రియాన్ పరాగ్ ఆరు వరుస బంతులను సిక్సర్లుగా మలిచినా ఒకే ఓవర్‌లో కొట్టకపోవడంతో అరుదైన రికార్డు నమోదు కాలేదు. మరో బ్యాడ్ లక్ ఎంటంటే.. విరోచిత ఇన్నింగ్స్ ఆడిన పరాగ్ సెంచరీ పూర్తిచేయకుండానే వికెట్ కోటల్పోయాడు. రియాన్ పరాగ్ కెప్టెన్ ఇన్నింగ్స్ (45 బంతుల్లో 95, 6 ఫోర్లు, 8 సిక్సర్లు) జట్టుకు విజయాన్ని అందించలేకపోయింది. కనీసం జట్టు గెలిచినా అతడు హ్యాపీగా ఉండేవాడు. ఆల్రెడీ ప్లే ఆఫ్ రేసు నుంచి అధికారికంగా తొలగిన రాజస్తాన్ రాయల్స్ కు ఇది ఊరట కలిగించేంది. చాలా మ్యాచ్‌లలో రాజస్థాన్ రాయల్స్ చివరి వరకు వచ్చి బోల్తా పడుతోంది. కోల్‌కత్తాకు ఆ మ్యాచ్ నెగ్గడం చాలా ముఖ్యం. చివరివరకూ ఉత్కంఠ రేపిన మ్యాచ్ లో ఒక్క పరుగు తేడాతో గట్టేక్కింది డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్.ఐపీఎల్‌లో ఒకే ఓవర్‌లో 5 సిక్స్‌లు బాదిన బ్యాట్స్‌మెన్:2012లో క్రిస్ గేల్ రాహుల్ శర్మ ఓవర్‌లో 5 సిక్స్‌లు బాదాడు2020లో రాహుల్ తేవతీయా ఎస్ కోట్రెల్ ఓవర్‌లో 5 సిక్స్‌లు బాదాడు2021లో రవీంద్ర జడేజా హర్షల్ పటేల్ ఓవర్‌లో ఐదు సిక్స్‌లు బాదాడు2023లో రింకు సింగ్ యశ్ దయాల్ ఓవర్‌లో ఐదు సిక్స్‌లు బాదాడు



# బుమ్రా వైస్ కెప్టెన్సీ బాధ్యతల తొలగింపు!

ఐపీఎల్ తర్వాత టీమ్ఇండియా జూన్‌లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్?లో ఆతిథ్య జట్టుతో భారత్ ఐదు మ్యాచ్?ల టెస్టు సిరీస్ ఆడనుంది. జూన్ 20– ఆగస్టు 04 వరకు పర్యటన సాగనుంది. అయితే ప్రస్తుతం టీమ్ఇండియా టెస్టు జట్టుకు సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ కెప్టెన్?గా వ్యవహరిస్తుండగా, స్టార్ పేసర్ బుమ్రా వైస్ కెప్టెన్?గా ఉన్నాడు. అయితే ఈ టెస్టు సిరీస్?కు బుమ్రాను వైస్ కెప్టెన్? హోదా నుంది తప్పించే ఛాన్స్ ఉన్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. గత కొంతకాలంగా బుమ్రా గాయాల బారిన పడుతున్నాడు. ప్రస్తుతం బుమ్రా ఫిట్?నెస్ పరంగా వరుసగా ఐదు టెస్టు మ్యాచ్?ల్లో బుమ్రా ఆడడం కష్టమేనని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బుమ్రా రెండు లేదా మూడు మ్యాచ్?లు ఆడే ఛాన్స్ ఉన్నట్లు తెలిసింది. దీంతో మిగిలిన టెస్టులకు బుమ్రా బెంచ్?కే పరిమితం కావొచ్చు. అందుకే సిరీస్ మధ్యలో వైదొలిగే ప్లేయర్?కు కాకుండా అన్ని మ్యాచ్?లు ఆడగలిగే మరో ప్లేయర్?కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలని మేనేజ్?మెంట్ భావిస్తున్నట్లు సమాచారం.మరోవైపు కోచ్ గౌతమ్ గంభీర్ కూడా ఈ అంశాన్ని పరిశీస్తున్నాడట. తాత్కాలికంగా కాకుండా సుదీర్ఘ కాలం జట్టుకో కొనసాగే ప్లేయర్?నే వైస్?గా ఎంపిక చేయాలని భావిస్తున్నాడని టాక్. ఈ క్రమంలో యంగ్ ప్లేయర్ శుభ్?మన్ గిల్?కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నట్లు క్రీడా వర్గాల్లో ప్రచారం సాగుతోంది. 'బుమ్రా ఐదు టెస్టులు ఆడే ఛాన్స్? లేదు. అందుకే ఆయా మ్యాచ్‌లకు ఒక్కొక్క ప్లేయర్?ను వైస్?గా నియమించడం కుదరదు. అందుకే ఐదు టెస్టు మ్యాచ్‌లు ఆడే ప్లేయర్?కే వైస్ కెప్టెన్సీ బాధ్యత ఇవ్వాలని అనుకుంటున్నాం' అని బీసీసీఐ మెంబర్ ఒకరు పేర్కొన్నట్లు వార్తలు వస్తున్నాయి. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ గైర్హాజరీలో బుమ్రా మూడు టెస్టులకు కెప్టెన్?గా వ్యవహరించాడు. 2022లో తొలిసారి ఇంగ్లాండ్?పై టెస్టు మ్యాచ్?లో జట్టును నడిపించాడు. ఈ మ్యాచ్?లో టీమ్ఇండియా ఓడింది. ఇక గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్– గావస్కర్ ట్రోఫీలో తొలి, ఐదో మ్యాచ్?కు కెప్టెన్సీ చేశాడు. ఇందులో ఫస్ట్ టెస్టులో నెగ్గగా, ఐదో మ్యాచ్?లో భారత్ ఓడింది.

## వన్డేల్లో 124 రేటింగ్ పాయింట్లతో
# భారత్ అగ్రస్థానం

**- టెస్టుల్లో ఆసీస్ దే పై చేయి!**

**- ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ జోరు**

అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజా వార్షిక ర్యాంకింగ్స్ ప్రకారం భారతదేశం, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు అన్ని ఫార్మాట్లలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. మే 2024 నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లను 100 శాతం బేస్‌గా తీసుకుని, గత రెండు సంవత్సరాల మ్యాచ్‌లను 50 శాతం విలువతో లెక్కించి విడుదల చేసిన ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ టీ20, వన్డే ఫార్మాట్లలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఆస్ట్రేలియా తన సింహాసనాన్ని మళ్లీ కైవసం చేసుకుంది. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ విజేత అయిన ఆస్ట్రేలియా 126 రేటింగ్ పాయింట్లతో టెస్ట్ ఫార్మాట్‌లో నంబర్ వన్ జట్టుగా ఉంది. ఇది రెండవ స్థానంలో ఉన్న ఇంగ్లాండ్‌పై 13 పాయింట్ల ఆధిక్యం. ఇక ఈ ఏడాది ఆస్ట్రేలియాతో ఫైనల్‌లో తలపడనున్న దక్షిణాఫ్రికా 111 పాయింట్లతో మూడవ స్థానంలో ఉండగా, భారత్ నాల్గవ స్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఐర్లాండ్ జట్లు వరుసగా టాప్ 10లో స్థానం పొందాయి. ఇక వన్డేల్లో భారత్ 124 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా (రెండు జట్లు 109 పాయింట్లు) భారత్‌కు వెనుకంజలో ఉన్నా, శ్రీలంక, పాకిస్తాన్ (104 పాయింట్లు) కూడా పోటీగా నిలుస్తున్నాయి. ఈ జాబితాలో దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ వంటి జట్లు దిగువ స్థానాల్లో ఉన్నాయి. అదే విధంగా టీ20 ఫార్మాట్‌లోనూ భారత్ తన ఆధిపత్యాన్ని మరింత బలంగా చూపించింది. ఇటీవలే టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు 271 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్,



న్యూజిలాండ్, వెస్టిండీస్ ఉన్నారు. దక్షిణాఫ్రికా, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వరుసగా ఆరెవ నుండి పదవ స్థానాల్లో ఉన్నాయి. ఈ ర్యాంకింగ్స్ చూస్తే, భారత్ తన పరాక్రమాన్ని పరిపూర్ణంగా ప్రదర్శించడమే కాక, భవిష్యత్తులో కూడా అన్ని ఫార్మాట్లలో ప్రభావాన్ని కొనసాగిం చేందుకు సిద్ధంగా ఉందని స్పష్టంగా తెలుస్తోంది.ఈ ర్యాంకింగ్స్ భారత్‌కు విశ్వాసాన్ని అందించడమే కాక, రాబోయే టోర్నమెంట్లకు సన్నద్ధమవ్వడానికి మోటివేషన్‌ను కూడా ఇస్తున్నాయి. టీ20 వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలకు ముందు, భారత్ అన్ని ఫార్మాట్లలో టాప్ ర్యాంక్‌ను కొనసాగించడమే కాక, యువతరం ఆటగాళ్లను బలోపేతం చేయడంపై కూడా దృష్టి పెట్టనుంది. బీసీసీఐ వ్యూహాత్మకంగా స్క్వాడ్‌ను రొటేట్ చేస్తూ, అనుభవం, యువ శక్తికి సమతౌల్యాన్ని తీసుకువచ్చే దిశగా ముందుకు సాగుతోంది. ఇదే ధోరణిలో కొనసాగితే, భారత్ అంతర్జాతీయ క్రికెట్‌లో గల గ్లోబల్ డామినెన్స్‌ను మరింత పటిష్ఠం చేసే అవకాశముంది.

# బన్నీ-అట్లీ సినిమాపై పెరుగుతున్న అంచనాలు




పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు హీరోలు తీస్తున్న సినిమాలు చిత్రసీమను షేక్ చేస్తున్నాయి. హాలీవుడ్ లెవెల్ యాక్షన్ హంగులు ఉన్న భారీ సెట్టింగ్స్, ఇలా ఎన్నెన్నో సినిమాలు ఇండియన్ సినిమా దగ్గర నుంచి వస్తున్నాయి. ఇక అలా ఇండియన్ సినిమా నుంచి రీసెంట్‌గా ఇంటర్నేషనల్ లెవెల్లో అనౌన్స్ అయిన సినిమా ఏదైనా ఉంది అంటే.. అది ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ అని చెప్పవచ్చు. కాగా ఈ చిత్రం అనౌన్స్ చేసినపుడే అందులో విజువల్స్ చూసి హాలీవుడ్ లెవల్లో ప్లాన్ చేస్తున్నట్టు- అర్ధం అవుతుంది. అయితే ఈ మూవీలో బన్ని మొత్తం మూడు పాత్రలు పోషించనున్నాని తెలుస్తోంది. ఇందుకోసం చాలా కసరత్తులు చేస్తున్నాడట. ఇక ఈ సినిమాతో విజువల్ ఎఫెక్ట్స్ పరంగా ఆడియెన్స్‌ని ఖచ్చితంగా మరో లోకం లోకి తీసుకెళ్ళడానికి బన్నీ ఇంకా అట్లీ- ఇద్దరు గట్టిగా ప్లాన్ చేస్తున్నారట. ఇదిలా ఉంటే ఈ రెంజ్ మూవీ కోసం యాక్టర్స్‌ని ఎంచుకోవడం ఒక్కింత కష్టం అనే చెప్పాలి. ఎందుకంటే ప్రతి ఒక్క పాత్ర చాలా ముఖ్యం. అందుకే ఇప్పటిక వరకు ఈ మూవీలో నటనటు-ల గురించి ఎలాంటి అప్ డేట్‌లు రావడంలేదు. కానీ తాజాగా ఈ సినిమాలో ఓ స్పెషల్ రోల్‌ను డిజైన్ చేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈ పాత్రలో ఓ బాలీవుడ్ హీరోని తీసుకునే ఆలోచనలో మూవీ టీ-ం ఉన్నట్లు- సమాచారం. మరి ఆ హీరో ఎవరు అనేది చూడాలి. ప్రజంట్ టాలీవుడ్ బారీ చిత్రాల్లో ఒక్కరైనా బాలీవుడ్ యాక్టర్స్ కచ్చితంగా ఉంటున్నారు. మరి ఈ మూవీలో ఎవరు రాబోతున్నారు చూడాలి.

# ఊరమాస్ లుక్‌లో సుహాస్



నటుడు సుహాస్ ఈ నడుమ మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటున్నాడు. తాజాగా ఆయన నటిస్తున్న మూవీ మండాడి. కోలీవుడ్ నటుడు సూరితో కలిసి ఈ సినిమా చేస్తున్నాడు. తమిళ డైరెక్టర్ మతిమారన్ ఈ మూవీని తెరకెక్కిస్తున్నాడు. తాజాగా మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో సుహాస్ ఊరమాస్ లుక్ లో వైల్డ్ గా కనిపిస్తున్నాడు. గడ్డం, పొడవాటి జుట్టు-తో రగ్డ్ లుక్ లో ఉన్నాడు. పైగా టీ-షర్టు, లుంగీలో కనిపిస్తున్నాడు. ఇది విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్నట్టు- తెలుస్తోంది. టీ-షర్టు మీద టీ-సునామీ రైడర్స్ అని రాసి ఉంది. ఇదేదో కబడ్డీ ఆట నేపథ్యంలో సాగుతున్నట్టు- ఉంది. ఇంకో పోస్టర్ లో సూరి, సుహాస్ సముద్రంపై పడవల్లో సీరియస్ లుక్ లో కనిపిస్తున్నారు. ఈ రెండు లుక్స్ ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. సుహాస్ ఇలాంటి సీరియస్ లుక్ లో ఇప్పటి వరకు కనిపించలేదు. ఇంత రగ్డ్ లుక్ తో కనిపిస్తుండటంతో ఈ మూవీపై ఒక్కసారిగా హైప్ పెరుగుతోంది. ఇప్పటి వరకు ఈ సినిమా గురించి టాలీవుడ్ లో పెద్దగా తెలియదు. కానీ ఈ ఒక్క పోస్టర్ తోనే టాలీవుడ్ అ-టె-న్షన్ మొత్తం తనవైపు మళ్లించుకున్నాడు సుహాస్. మంచి కథలు ఎంచుకునే ఈ హీరో.. ఈ మండాడిలో ఇంకెలా ఉంటాడో అని అంతా వెయిట్ చేస్తున్నారు.

# రామయణ మూవీపై సిఎం ఫడ్ణవీస్ ప్రశంసలు

బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'రామాయణ' సినిమాపై మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రశంసలు కురిపించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత గొప్పది గా నిలిచే చిత్రమని కొనియాడారు. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి ఓ చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకుడు. బీటౌన్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా గ్లింప్స్‌ను వేవ్స్ సమ్మిట్‌లో ప్రదర్శించారు. ఈ సినిమా గురించి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడనవీస్ మాట్లాడుతూ.. 'భారత్‌లో ఎన్నో గొప్ప కథలు తెరకెక్కాయి. మన కళ, నాటక రంగం, సంగీతం చాలా పురాతనమైనవి. వీటికి తాజాగా కొత్త టెక్నాలజీని జోడించాలని అనుకుంటు న్నాం. రామాయణ విషయంలో ఇదే జరుగుతోంది. నేను ప్రధానితో కలిసి ఈ సినిమాకు సంబంధించిన సెట్స్‌ను సందర్శించాను. దాని క్వాలిటీ చూసి ఆశ్చర్యపోయాను. కొత్త తరానికి మనం కథలు చెప్పడానికి ఇదే సరైన మార్గం. మీరు తీస్తోన్న సినిమా ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉంటుందని నేను




నమ్ముతున్నానని అన్నారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ నటిస్తున్నారు. సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. హనుమంతుడిగా సన్నీ దేవోల్, కెకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. రెండు పార్టులుగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో పార్ట్ విడుదల కానుంది.

# నానితో నటించడానికి నో చెప్పిన రష్మిక

హీరోల కెరీర్ విషయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. దానికి బిగ్ ఎగ్జాంపుల్ హీరో నాని.. ముందు అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేసి 'అష్టాచమ్మా' సినిమాతో తెలుగు ఇండస్ట్రీ లో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. కానీ నాని హీరోగా ట్రై చేస్తున్నా సమయంలో చాలా అవమానాలు ఎదుర్కొన్నారట . నువ్వు ఇండస్ట్రీలోకి సెట్ కావు.. నీ ఫేస్ కి అంత సీన్ లేదు ..ఇలా రకరకాలుగా మాట్లాడారట. అంతేకాదు నాని ఇండస్ట్రీలో హీరోగా సెటిల్ అయ్యి, హిట్స్ కొట్టిన తర్వాత కూడా చాలామంది హీరోయిన్లు ఆయన తో నటించాడిని నిరాకరించారట. ఇక ఓ హీరోయిన్ అయితే నానికి ఏకంగా మూడు సార్లు రిజెక్ట్ చేసిందట. ఇంతకి ఆ హీరోయిన్ మరెవరో కాదు..రష్మిక మందన్నా. హా.. నేషనల్ క్రష్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రష్మిక నాని తో మూడుసార్లు సినిమా చేసే అవకాశం దక్కించుకుందట. కానీ మూడు సార్లు ఆమె ఆ సినిమా రిజెక్ట్ చేసిందట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ, సోషల్ మీడియాలో ఈ న్యూస్ బాగా వైరల్ అవుతోంది. ఇప్పుడు కనుక చూసుకుంటే నాని రష్మికకు మించిన స్థాయిలోనే క్రేజీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. రీసెంట్‌గా 'హిట్ 3' మూవీతో నాని పేరు ఇండస్ట్రీలో మారుమ్రోగిపోతుంది. ఇది అందరికి సాధ్యం కాదు. కానీ నాని తన ట్యాలెంట్ తో సాదించు కున్నాడు. ఇప్పుడు నాని తో మూవీ అంటే ఏ హీరోయిన్ రిజక్ట్ చేసే ఛాన్స్ కూడా లేదు.



# శుభం ఓ మంచి మూవీ...ఆదరించండి




## - నటి సమంత ప్రేక్షకులకు విజ్ఞప్తి

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టి 'శుభం' చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ఇందులో సామ్ అతిథి పాత్ర కూడా పోషించారు. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ మూవీలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక మే 9న విడుదల కానున్న ఈ మూవీ ప్రమోషన్స్ కూడా జోరుగా చేస్తున్నారు. తన హోమ్ బ్యానర్ నుంచి రాబోతున్న ఫస్ట్ మూవీ కావడంతో సమంత కూడా చాలా యాక్టివ్‌గా ప్రమోషనల్ కార్యక్రమాలలో పాల్గొంటు-న్నారు. ఇక రీసెంట్ గా ఈ మూవీకి సంబంధించి వైజాగ్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. సమంతతో సహా సినిమాలో నటించిన నటీనటులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. వైజాగ్ లో ఈవెంట్స్ జరుపుకున్న తన సినిమాలు అన్నీ గుర్తు చేసుకుంది. ఇక్కడ ఈవెంట్ చేసిన ప్రతి సినిమా మంచి విజయం సాధించాయి, 'శుభం' చిత్రాన్ని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది. మూవీ చూశాక అందరు కూడా చిరు నవ్వుతోనే బయటకు వస్తారని పేర్కొన్నారు. అలాగే దాదాపు ఈ మూవీలో చాలా వరకు కొత్త వారినే తీసుకున్నారు. దీంతో ప్రతి ఒక్క ఈ మూవీ గురించి వారి అనుభూతిని పంచుకున్నారు. ఈ సందర్భంగా హీరో హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. ' రాజ్ అండ్ డీకే కారణంగానే ఈ సినిమాలో నటించే అవకాశం దక్కింది. స్టోరీ చెప్పినప్పుడే పడి పడి నవ్వుకున్నాను, హారర్ కామెడీని ఇలా కూడా తియ్యొచ్చా అనుకున్నాను. అండ్ సమంత మామ్ ఐ లవ్ యూ.. మీరు బాగా సపోర్ట్ చేశారు' అని చెప్పగా.. సామ్ నవ్వేసింది. ప్రజంట్ ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656